

గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




ఇరాన్‌కు ఆయుధాలు ఇస్తే నష్టం మీకే.. పుతిన్, జిన్‌పింగ్‌కు ట్రంప్ హెచ్చరిక


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 147 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 26-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## హిందూ మహాసముద్రంలో స్టార్‌షిప్ వ్యోమనౌక సేఫ్ ల్యాండింగ్

- టెక్సాస్ నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన స్టార్‌షిప్ ఫ్లైట్-13
- ప్రయోగంలో భాగంగా 20 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన వైనం
- బూస్టర్ రాకెట్ ఇంజిన్ లోపంతో గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో క్రాష్ ల్యాండింగ్



అంతరిక్ష పరిశోధనా రంగంలో ప్రముఖ ప్రైవేట్ సంస్థ స్పేస్‌ఎక్స్ మరో చారిత్రక మైలురాయిని దాటింది. టెక్సాస్‌లోని బోకా చికా - మిగతా 2 లో

## హెచ్-1బీ వీసాలపై ట్రంప్ సర్కారుకు ఎదురుదెబ్బ

- ఈ ఫీజును నిలిపివేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన అప్పీల్స్ కోర్టు
- కాంగ్రెస్ అనుమతి లేని ఈ ఫీజు చట్టవిరుద్ధమైన పన్ను అని కోర్టు వ్యాఖ్య
- అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకే ఫీజు పెంచామన్న ట్రంప్ ప్రభుత్వం
- సాధారణంగా 5,000 డాలర్లలోపు ఉండే ఫీజును లక్ష డాలర్లకు పెంచడంపై తీవ్ర వ్యతిరేకత



అమెరికాలో పనిచేయాలనుకునే విదేశీ నిపుణులకు, వారిని నియమించుకునే టెక్ కంపెనీలకు భారీ ఊరట లభించింది. కొత్తగా - మిగతా 2 లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్

ప్రారంభించిన మంత్రి పొంగులేటి



- 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు
- ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది
- లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ పథకంపై - మిగతా 2 లో

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల - మిగతా 2 లో

# క్యాంపస్‌లలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం

# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశం
- క్యాంపస్‌లలో డ్రగ్స్ ఘటనలకు కాలేజీ యాజమాన్యాలదే బాధ్యత
- డ్రగ్స్ సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు, క్యూఆర్ కోడ్ల ఏర్పాటుకు సూచన
- అవసరమైతే డ్రగ్స్ నియంత్రణకు కొత్త చట్టం తీసుకురావాలని యోచన
- గుర్తించడం, చికిత్స, శిక్షించడం అనే మూడు దశల వ్యూహం అమలు



2లో

తెలంగాణలో మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని

## ఆరు దశాబ్దాల తర్వాత తమిళనాడు

# ముఖ్యమంత్రి కార్యాలయం మార్పు!

- నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైలోని పదో అంతస్తులోకి తరలింపు
- స్థలం కొరత కారణంగానే నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
- వేగంగా సాగుతున్న నూతన సీఎం ఆఫీస్ పునర్నిర్మాణ పనులు
- మూడు ప్రభుత్వ శాఖలు కూడా ఇతర ప్రాంతాలకు మార్పు




2లో

తమిళనాడు సచివాలయంలో ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఆరు దశాబ్దాలుగా చారిత్రక ఫోర్ట్ సెయింట్ జార్జ్ ప్రాంగణంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కార్యాలయం త్వరలోనే నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైకి మారనుంది. స్థలం కొరత కారణంగానే సీఎం ఆఫీస్‌ను పదో అంతస్తుకు మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం అక్కడ వేగంగా మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సందర్శకులు, అధికారుల తాకిడి బాగా పెరిగింది. పాత కార్యాలయంలో స్థలం సరిపోకపోవడంతో నమక్కల్ కవిజ్ఞర్ మాళిగైలోని పదో అంతస్తును ఎంపిక చేశారు. అక్కడ నిర్మిస్తున్న కొత్త కార్యాలయం నుంచి బంగాళాఖాతం సముద్ర తీరం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ మార్పుల వల్ల పదో అంతస్తులో ఉన్న సమాచార, తమిళ అభివృద్ధి శాఖలతో పాటు హోం, వాణిజ్య పన్నుల శాఖల కార్యాలయాలను కూడా ఇతర ప్రాంతాలకు

## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను




- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత
- ప్రతి విద్యార్థికి, యువకుడికి అభినందనలు తెలిపిన రాహుల్
- లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టు
- ఇతర వర్గాలూ ఆత్మగౌరవం కోసం నిలబడాల్సిన సమయం వచ్చిందని పిలుపు

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. దేశంలో విద్యా - మిగతా 2 లో

## ఇది యువత సాధించిన విజయం

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ప్రియాంక గాంధీ



- నీట్-యూజీ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- ఇది యువత సాధించిన విజయమని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ హర్షం
- యువత గొంతును ఎప్పటికీ ఎవరూ అణచివేయలేరని ప్రియాంక వ్యాఖ్య

నీట్-యూజీ పరీక్షల అవకతవకల వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి - మిగతా 2 లో

## స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి



- ఎర్రచందనం స్మగ్లర్లకు సహకరించేవారిని ఉపేక్షించబోమని పవన్ హెచ్చరిక
- కడప జిల్లాలో రూ.1.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగల స్వాధీనం
- స్మగ్లర్లకు సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అరెస్ట్
- అధికారి పాత్రపై లోతైన విచారణకు ఉప ముఖ్యమంత్రి ఆదేశం
- ప్రధాన సూత్రధారులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన

ఎర్రచందనం అక్రమ రవాణా ముఠాలకు సహకరిస్తే వారు ఎవరైనా సరే, ఎంతటివారైనా - మిగతా 2 లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై జగన్ స్పందన

- నీట్ లీకేజీపై కేంద్ర మంత్రి రాజీనామా చేశారని జగన్ వ్యాఖ్య
- డీఎస్సీ అక్రమాలకు బాధ్యతగా లోకేశ్ కూడా వైదొలగాలని డిమాండ్
- ఎన్డీఏ ప్రమాణాలను ఏపీలోనూ పాటించాలని సూచన
- కొడుకును కాపాడుకుంటారా అంటూ సీఎంకు జగన్ ప్రశ్న



నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ - మిగతా 2 లో

# వైసీపీపై నిప్పులు అధికారులకు క్లాస్

- ఆలూరులో చంద్రబాబు ఫైర్
- కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమం
- అధికారుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- పలు శాఖల అధికారులను నిలదీసి, పనితీరు మార్చుకోవాలని గట్టిగా హెచ్చరించిన వైనం
- బాబాయ్ హత్య కేసును ప్రస్తావిస్తూ వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు
- రౌడీయిజం సహించేది లేదని, శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబు తన పాలనలో నిర్లక్ష్యానికి, అలసత్వానికి చోటు లేదని గట్టిగా హెచ్చరించారు. కర్నూలు జిల్లా ఆలూరులో సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించడంతో పాటు, ప్రభుత్వ అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజాధనం వృథా అయినా, ప్రజలకు సేవలు అందడంలో జాప్యం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.

ప్రతిపక్షంపై తీవ్ర విమర్శలు

గత ఐదేళ్ల పాలనలో రాయలసీమకు చేసిందేమీ లేదని, తాము రెండేళ్లలోనే ఇరిగేషన్‌పై

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై జగన్ స్పందన

మొదటిపేజీ తరువాయి - తన పదవికి రాజీనామా చేశారని, ఇది ఎన్డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనానికి నిదర్శనమని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. ఇదే నైతికతను ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్ష నిర్వహణలో తీవ్రమైన అక్రమాలు జరిగాయని జగన్ ఆరోపించారు. "దాదాపు 3.5 లక్షల మంది టీచర్ అభ్యర్థుల భవిష్యత్తును ఫణంగా పెడుతూ, డీఎస్సీ పరీక్ష నిర్వహణలో జరిగిన అంతులేని అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రాష్ట్రంలో అదే ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ తన పదవికి రాజీనామా చేస్తారా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని కూడా జగన్ ప్రశ్నించారు. "ఎన్డీఏ ప్రభుత్వం గొప్పగా చెప్పుకునే ప్రమాణాలు, విలువలు, జవాబుదారీతనానికి పూర్తిగా పాతర వేస్తూ, సీఎం చంద్రబాబు తన కొడుకు పదవిని కాపాడుకుంటారా?" అని నిలదీశారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ పాటిస్తున్న ప్రమాణాలను రాష్ట్రంలో ఎందుకు విస్మరిస్తున్నారని జగన్ తన పోస్టులో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

మొదటిపేజీ తరువాయి - విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్యాంపస్‌లలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి - అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. కళాశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా, సంబంధిత యాజమాన్యాలనే బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో యాజమాన్యాలకు అధికారాలు కల్పించడంతో పాటు, వారిని బాధ్యులను కూడా చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక విభాగాన్ని (సెల్) ఏర్పాటు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా, సులభంగా చేరవేసేందుకు విద్యాసంస్థల్లో టోల్-ఫ్రీ నంబర్లు, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. క్యాంపస్ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచేలా పటిష్ట వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించడం, వారిని డీ-ఎడిక్షన్ కేంద్రాలకు పంపడం, తదనంతరం నేరస్తులను కఠినంగా శిక్షించడం అనే మూడంచెల వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల కేసుల్లో పదేపదే నిందితులుగా మారుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే మరిన్ని పటిష్టమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## ఇది యువత సాధించిన విజయం

మొదటిపేజీ తరువాయి - ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశ యువత సాధించిన విజయమని, వారి గొంతును ఎవరూ, ఎప్పటికీ అణచివేయలేరని ఆమె స్పష్టం చేశారు. తన లోక్‌సభ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడిన ప్రియాంక గాంధీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా వార్త తనను కొంత భావోద్వేగానికి గురిచేసిందని తెలిపారు. "గత పది, పన్నెండేళ్లుగా మన యువత ఎప్పుడు చైతన్యవంతమవుతుందా అని నేను అనేకసార్లు నన్ను నేను ప్రశ్నించుకున్నాను. నేడు దేశ యువత గళం విప్పింది, వారి గొంతు వినిపించింది. ఇది ఎంతో సంతోషకరమైన విషయం" అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పిస్తూ, "ఆర్ఎస్ఎస్ తన భావజాలంతో మొత్తం విద్యా వ్యవస్థను నింపేస్తోంది. మన పూర్వీకుల సిద్ధాంతాలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారు. నిరసన తెలిపిన వారిపై అధికార బలాన్ని ప్రయోగించారు. అయితే, ప్రజలే అత్యంత శక్తివంతులని ప్రతి పాలకుడూ ఈ ఘటన ద్వారా గుణపాఠం నేర్చుకోవాలి. ఈ రోజు మన దేశాన్ని మనం తిరిగి నిలబెట్టుకుంటున్నాం" అని ఆమె వ్యాఖ్యానించారు. నీట్-యూజీ పేపర్ లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ), పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ మద్దతుతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు ఉధృతంగా జరిగాయి. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలన్నది వారి ప్రధాన డిమాండ్‌గా ఉంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రజాస్వామ్య విజయంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, సోనమ్ వాంగ్‌చుక్ అభివర్ణించారు.

## విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నాను

మొదటిపేజీ తరువాయి - వ్యవస్థను తిరిగి సరైన మార్గంలో పెట్టేందుకు ఈ పరిణామం ఒక పెద్ద అడుగు అని అభివర్ణించారు. వీధుల్లోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు పోరాడిన ప్రతి విద్యార్థికి, యువకుడికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని సోషల్ మీడియా వేదికగా సందేశాన్ని విడుదల చేశారు. విద్యార్థుల ఐక్యతను చూసి గర్విస్తున్నానని రాహుల్ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి నుంచి ధర్మేంద్ర ప్రధాన్ తప్పుకొన్నప్పటికీ, తమ ప్రధాన డిమాండ్లు ఇంకా నెరవేరలేదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులు, దేశ భవిష్యత్తును గౌరవిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన హింసకు, లాఠీఛార్జీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనే రెండు ముఖ్యమైన డిమాండ్లు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని గుర్తుచేశారు. బాధ్యులైన ప్రతీ ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం చేతిలో అణచివేతకు గురైన రైతులు, కూలీలు, పేదలు, ఇతర వర్గాల ప్రజలందరూ తమ ఆత్మగౌరవం కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడాల్సిన సమయం వచ్చిందని రాహుల్ పిలుపునిచ్చారు. అణచివేతకు భయపడకుండా ధైర్యంగా నిలబడటంలోనే అసలైన నిరసన బలం ఉందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించిన రాహుల్ గాంధీ, "ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని పేర్కొన్నారు.

**రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్**

**పోయినది**

**నేను మాసపోగు ఈశ్వరయ్య, తండ్రి వెంకటేశ్వర్లు, అల్లుగుండు గ్రామ నివాసిని. 05-07-2026న అల్లుగుండు నుండి వెల్దుర్తికి రీ-సర్వే పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, మార్గమధ్యంలో డాక్యుమెంట్ నం. 2670/2009, కోడుమూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేయబడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తప్పిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల 9440912389 నంబర్‌కు సంప్రదించి అందజేయవలసిందిగా వినమ్రంగా కోరుచున్నాను.**

**ఇట్లు,**
**మాసపోగు ఈశ్వరయ్య**
**నా/శీ వెంకటేశ్వర్లు**
**అల్లుగుండు గ్రామం**

# స్మగ్లర్లతో చేతులు కలిపిన ఫారెస్ట్ అధికారి

మొదటిపేజీ తరువాయి - ఉపేక్షించే ప్రసక్తే లేదని ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. స్మగ్లింగ్‌కు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ప్రభుత్వ అధికారుల పాత్ర ఉన్నట్లు తేలితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు 'ఆపరేషన్ అరణ్య'ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని ఆయన తెలిపారు. కడప జిల్లా అవధూత కాశినాయన మండలంలో శనివారం రూ.1.5 కోట్ల విలువైన 78 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న ఘటనపై ఆయన అటవీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లతో పాటు వారికి సహకరించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. శనివారం తెల్లవారుజామున వరికుంట్ల గ్రామ సమీపంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం, రాష్ట్ర ఇంటెలిజెన్స్ బృందానికి అందిన కచ్చితమైన సమాచారంతో వాహనాలను తనిఖీ చేశారు. ఇంటి సామాగ్రి ముసుగులో బొలెరో మ్యాక్స్ ట్రక్కులో దుంగలను తరలిస్తున్న హర్యానాకు చెందిన సన్నీ, రమేశ్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి వాహనాన్ని, దుంగలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా, జ్యోతి ఫారెస్ట్ బీట్‌లో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడు ఈ ముఠాకు సహకరిస్తున్నట్లు తేలడంతో అతడిని కూడా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వెనుక బెంగళూరు, హర్యానా, కోల్‌కతా కేంద్రాలుగా పనిచేస్తున్న ప్రధాన సూత్రధారులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నేపథ్యంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రధాన సూత్రధారులను వెంటనే అరెస్టు చేయాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మల్లికార్జునుడి పాత్రపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక

# వైసీపీపై నిప్పులు.. అధికారులకు క్లాస్

మొదటిపేజీ తరువాయి - రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తే, వారు ఐదేళ్లలో రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చంద్రబాబు ఆరోపించారు. "బాబాయిని గొడ్డలితో లేపేసి, ఆ కేసును మా మీదకు నెట్టి సానుభూతితో ఓట్లు సంపాదించుకోవాలని చూశారు. ఇకపై అలాంటి నీచ రాజకీయాలు సాగవు. రౌడీయిజం చేసే వారిని, ఆడబిడ్డల జోలికి వచ్చేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. శాంతిభద్రతల పరిరక్షణకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది" అని చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. గతంలో రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు ఉండేవని, తమ పాలనలో శాంతిని నెలకొల్పామని గుర్తుచేశారు.

### అధికారుల పనితీరుపై అసహనం

అనంతరం, నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. 42 రకాల సేవలపై తన వద్ద ఉన్న డేటాను ప్రస్తావిస్తూ, పలువురు అధికారుల పనితీరుపై బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కారు. అన్న క్యాంటీన్ నిర్వహణ, తాగునీటి సరఫరా, రోడ్లపై గుంతలు, రీసర్వే, మధ్యాహ్న భోజనం, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ వంటి అంశాల్లో ఆలూరు నియోజకవర్గం వెనుకబడి ఉందని గణాంకాలతో సహా వివరించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంపై సంబంధిత అధికారిని నిలదీసిన సీఎం, "మీ పరిస్థితి బాగాలేదు. మళ్లీ వస్తా.. పరిస్థితి మారకపోతే చాలా సీరియస్‌గా ఉంటుంది. అవసరమైతే ట్యాంకర్లు పెట్టండి, కానీ ప్రజలకు నీళ్లు ఇవ్వాల్సిందే" అని ఆదేశించారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు కూడా సరిగా లేవన్న ఫిర్యాదులపై స్పందిస్తూ, "మీరు ఆంధ్రాలో ఉన్నారో, కర్ణాటకలో ఉన్నారో అర్థం కావడం లేదు. నెల రోజుల్లో పరిస్థితి మారకపోతే మీ కథ వేరేగా ఉంటుంది" అని ఆర్టీసీ అధికారికి వార్నింగ్ ఇచ్చారు. తాను ఇంత కష్టపడుతుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే, గిరిజన సంక్షేమ హాస్టళ్లు, శాప్ వంటి కొన్ని శాఖల పనితీరును ప్రశంసించడం గమనార్హం. ప్రజలకు మెరుగైన పాలన అందించే వరకు తన పోరాటం ఆగదని చంద్రబాబు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్

మొదటిపేజీ తరువాయి - ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. శనివారం హౌసింగ్ బోర్డు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి ఎలాంటి అపోహలకు తావులేకుండా పూర్తి సమాచారం అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రజలు దళారులను నమ్మకుండా నేరుగా 040-24603572 నంబర్‌కు ఫోన్ చేసి అధికారిక సమాచారం పొందాలని సూచించారు. ఈ కాల్ సెంటర్ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో సమాచారం అందిస్తుందని తెలిపారు.

### దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు

దరఖాస్తు చేసుకునే సమయంలో కేవలం ఆధార్ నంబర్ ఉంటే సరిపోతుందని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ సమయంలో ఆ పత్రాలను సమర్పించవచ్చన్నారు. దరఖాస్తు సమయంలో రూ.10,000 ఈఎండీని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారానే చెల్లించాలని తెలిపారు. ఒకవేళ లాటరీలో ఇల్లు కేటాయించకపోతే, ఆ మొత్తం తిరిగి అదే ఖాతాకు జమ అవుతుందని భరోసా ఇచ్చారు.

### అర్హతలు, ప్రయోజనాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో పదేళ్లుగా నివసిస్తున్న వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని మంత్రి వివరించారు. దరఖాస్తుదారుడికి గానీ, కుటుంబ సభ్యులకు గానీ ఓఆర్ఆర్, క్యూర్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదన్నారు. సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1బీహెచ్‌కే ఫ్లాట్‌ను నిర్మిస్తున్నామని, దీని మార్కెట్ విలువ రూ.40-60 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనుండగా, లబ్ధిదారుడు కేవలం రూ.6 లక్షలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. దీంతో పాటు 20 నుంచి 25 గజాల అవిభాజ్య వాటా (ఖణా) స్థలాన్ని కూడా లబ్ధిదారుని పేరిట రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 7,680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని పొంగులేటి తెలిపారు. అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హుల సంఖ్య ఎక్కువగా ఉంటే లాటరీ ద్వారా పారదర్శకంగా ఇళ్లను కేటాయిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి పాల్గొన్నారు.

# హెచ్-1బీ వీసాలపై ట్రంప్ సర్కారుకు ఎదురుదెబ్బ




మొదటిపేజీ తరువాయి - జారీ చేసే హెచ్-1బీ వీసాలపై 100,000 డాలర్ల (సుమారు రూ. 96 లక్షలు) భారీ ఫీజును వసూలు చేయాలన్న డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ నిర్ణయానికి ఫెడరల్ అప్పీల్స్ కోర్టులో చుక్కెదురైంది. ఈ ఫీజు వసూలును నిలిపివేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేయాలంటూ ట్రంప్ యంత్రాంగం దాఖలు చేసిన అప్పీల్‌ను శుక్రవారం కోర్టు తిరస్కరించింది. వివరాల్లోకి వెళితే.. నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగుల కోసం జారీ చేసే హెచ్-1బీ వీసాలపై లక్ష డాలర్ల అదనపు ఫీజును విధిస్తూ గత ఏడాది సెప్టెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది. దీనిని సవాల్ చేస్తూ 20 మంది డెమొక్రటిక్ రాష్ట్రాల అటార్నీ జనరల్స్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన దిగువ కోర్టు, అమెరికా కాంగ్రెస్ ఎలాంటి అధికారం ఇవ్వకుండానే ప్రభుత్వం ఈ ఫీజును విధించిందని, ఇది చట్టవిరుద్ధమైన పన్ను కిందకు వస్తుందని పేర్కొంటూ జూన్ 8న ఫీజు వసూలుపై స్టే విధించింది. ఈ తీర్పును నిలిపివేయాలని కోరుతూ ట్రంప్ యంత్రాంగం బోస్టన్ కేంద్రంగా పనిచేసే ఫస్ట్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం, ఈ ఫీజును విధించే అధికారం తమకు ఉందని నిరూపించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని స్పష్టం చేసింది. దిగువ కోర్టు తీర్పును సమర్థిస్తూ, ప్రభుత్వ అప్పీల్‌ను తోసిపుచ్చింది. అమెరికన్ల ఉద్యోగాల స్థానంలో తక్కువ జీతాలకు విదేశీయులను నియమించుకోవడానికి హెచ్-1బీ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, దానిని నిరోధించడానికే ఈ ఫీజు విధించామని ట్రంప్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. సాధారణంగా వివిధ అంశాలను బట్టి హెచ్-1బీ వీసా ఫీజు 2,000 నుంచి 5,000 డాలర్ల వరకు ఉంటుంది. దీనిని ఏకంగా లక్ష డాలర్లకు పెంచడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. కాగా, ఇప్పటికే అమెరికాలో విద్యార్థి వీసాలపై ఉండి హెచ్-1బీ వీసాలకు మారే వారికి ఈ భారీ ఫీజు వర్తించదని ప్రభుత్వం అప్పట్లో పేర్కొంది. కోర్టు కేసుల నేపథ్యంలో ఈ ఫీజును చెల్లించిన కంపెనీల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ తాజా తీర్పుపై వైట్‌హౌస్ ఇంకా స్పందించలేదు.

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



మొదటిపేజీ తరువాయి - రాత్రికి రాత్రే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో దాదాపు 10 లక్షల మంది కొత్త ఫాలోవర్లు చేరారు. దీంతో ఆయన మొత్తం ఫాలోవర్ల సంఖ్య 101 మిలియన్ల (10.1 కోట్లు) మైలురాయిని దాటింది. గురువారం రాత్రి ప్రధాని పోస్ట్ చేసిన ఈ సెల్ఫీ వీడియోలో, పేపర్ లీక్‌ల సమస్యపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

పేపర్ లీకేజీ చట్టాన్ని కఠినతరం చేయనున్న కేంద్రం దోషులకు 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించేలా సవరణలు నీట్-యూజీ వంటి పరీక్షల లీకేజీల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలుదేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న పరీక్ష పత్రాల లీకేజీల నివారణకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటోంది. పబ్లిక్ పరీక్షల (అక్రమ మార్గాల నివారణ) చట్టం-2024కు సవరణలు చేస్తూ, దోషులకు మరింత కఠిన శిక్షలు విధించే ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ శుక్రవారం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నూతన సవరణల ప్రకారం, ప్రశ్నాపత్రాల లీకేజీలకు పాల్పడే వారికి గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టం ప్రకారం వ్యక్తిగత అక్రమాలకు మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తున్నారు. వ్యవస్థీకృత నేరాలకు ఇప్పటికే కఠిన శిక్షలు ఉన్నప్పటికీ, తాజా సవరణలతో వాటిని మరింత పటిష్ఠం చేయనున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్-యూజీ 2026 పరీక్ష పత్రం లీక్ కావడంతో, ఆ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించిన సంగతి విదితమే. ఈ పరిణామంతో పాటు పలు ఇతర పోటీ పరీక్షల్లోనూ అక్రమాలు చోటుచేసుకోవడంతో విద్యార్థి లోకం నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

అఖండ భూమి

ఆదివారం 26- 07 - 2026

## రూ.10కోట్ల టీటీడీ నిధులతో బొప్పూడి వెకంటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి : ప్రత్తిపాటి

తొలి ఏకాదశి సందర్భంగా బొప్పుడి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ప్రత్తిపాటి





**చిలకలూరిపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం బొప్పుడి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రత్తిపాటికి అర్చకులు, ఆలయ పాలకమండలి సభ్యులు ఘనస్వాగతం పలికారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రత్తిపాటి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధిపై దేవస్థాన కమిటీ సభ్యులతో చర్చించిన ప్రత్తిపాటి.. టీటీడీ నుంచి రూ.10కోట్లు మంజూరయ్యాయని, ఆ నిధులతో కొండపై మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేయడంతో పాటు.. రోడ్ల మార్గాన్ని మరింత విస్తరీకరిస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు. ప్రస్తుతం విడుదలైన నిధుల చాలని పక్షంలో భవిష్యత్ లో ప్రభుత్వం, దాతల సహకారంతో అవసరమైన నిధులు సమీకరించి, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, అంబటి సొంబాబు, గుంటి కోటేశ్వరరావు, గుంటి హరిబాబు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.కోటకొండ లక్కసాగరం నూతన రహదారి నిర్మాణం వెంటనే చేపట్టాలి

ప్రకటనలకే పరిమితమైన రూ 6.80 కోట్ల రహదారి వ్యయం

మంజూరైన నిధులు ఎక్కడ..రోడ్డు ఎక్కడ..?


బేతపల్లె యువకుడు సుంకన్న





**దేవనకొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని బేతపల్లె గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బేతపల్లి గ్రామానికి చెందిన యువకుడు సుంకన్న అలాగే గ్రామ యూత్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కురిసినప్పుడు రోడ్డంతా నీటితో నిండిపోవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారిపై ప్రతిరోజు రైతులు తమ వ్యవసాయ పంటలను మార్కెట్కు తరలిస్తుండగా విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు, చుట్టుపక్క గ్రామ ప్రజలు అదే మార్గాన వినియోగిస్తున్నారని తెలిపారు. అయితే రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణం రోజురోజుకు ప్రమాదకరంగా ప్రమాద తీవ్రతను పెంచేలా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పీ కోటకుండా బస్టాండ్ నుంచి లక్క సాగరం వరకు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ?6.80 కోట్ల వ్యయంతో మంజూరు చేసినట్లు ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ప్రశ్నించాడు. నిధులు మంజూరు అయితే పనులు ఎందుకు ప్రారంభం కావడం లేదని ప్రజల ప్రాణాల కంటే ఆలస్యం ముఖ్యమా అని సంబంధిత అధికారులను, ప్రజా ప్రతినిధులను నిలదీశారు. ఇప్పటికే ఈ రహదారిపై అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయని అత్యవసర పరిస్థితుల్లో ఆంబులెన్స్ సైతం సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. కాబట్టి మంజూరైన నిధులను వెంటనే విడుదల చేసి రహదారి నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి బేతపల్లి గ్రామ ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని బేతపల్లె గ్రామ యువకులు అధికారులను మరియు ప్రజాప్రతినిధులను కోరారు.

## వీధిలైట్లు ఆరిపోతే గ్రామాలు చీకట్లోకి మరమ్మతులు లేక ప్రజలు అవస్థలు



**చింతపల్లి ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా: చింతపల్లి మండలం మెయిన్ ఆర్ఎంబి రోడ్డు ప్రజల రక్షణకు రాత్రి సమయంలో రాకపోకలకు ప్రాణాధారంగా ఉండే నిర్వహణ లేక చీకట్లో కూరుకుపోతున్నాయి. కరెంట్ స్తంభానికి వీధిలైట్ అమర్చి ఉన్నా అది వెలుగడం లేదు. వైర్లు కూడా అస్తవ్యస్తంగా వేలాడుతున్నాయి. ఇది ఒక్కచోట సమస్య కాదు, జిల్లాలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి. ఆడవారు, వృద్ధులు, పిల్లలు చీకటి కారణంగా బయటకు రావడానికి భయపడుతున్నారు లైట్లు లేకపోవడంతో దొంగలకు వీలుగా మారుతోంది పాములు, వీధి కుక్కల బెడద పెరిగింది ట్యూషన్, కోచింగ్ కి వెళ్లే విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు పంచాయతీల నుంచి పలుమార్లు విద్యుత్ శాఖకు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడు లేడు. "నెలనెలా కరెంట్ బిల్లులు కడుతున్నాం. కానీ కనీసం వీధిలైట్ వెలుగు కూడా లేదు అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధిత గ్రామస్తుడు సాయి మాట్లాడుతూ వెంటనే స్పందించి కాలిపోయిన బల్బులు, తెగిపోయిన వైర్లను మరమ్మతు చేసి గ్రామాలకు వెలుగులు నింపాలని ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు

## తాగునీటి ప్రాజెక్టుకు రూ.500 కోట్లు: సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

దశాబ్దాల దాహార్తికి శాశ్వత పరిష్కారం: నాతవరం లో విజయోత్సవ ర్యాలీ చేపట్టిన టీడీపీ నాయకులు



**నాతవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల అయిన శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ఏకంగా రూ.500 కోట్ల భారీ నిధులను సాధించిన శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాతవరం మండల నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్లతో సంప్రదింపులు జరిపి, ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చేందుకు రూ.500 కోట్లు తీసుకురావడం అయ్యన్నపాత్రుడి దూరదృష్టికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. నియోజకవర్గ చరిత్రలోనే ఇది విప్లవాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు. మంచినీటి ప్రాజెక్టుకు భారీగా నిధులు మంజూరు చేయించినందుకు నాతవరం, మాకవరపాలెం మండలాల ప్రజలు, నాయకుల తరపున స్పీకర్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, నాయకుడు అల్లు నాయుడు, కోఆపరేటివ్ బ్యాంక్ సభ్యులు, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు.




**చెరుకుపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచేందుకు చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ యొక్క ఈగల్ సెల్ బాపట్ల జిల్లా అవగాహన కార్యక్రమం చెరుకుపల్లి ఎస్సై కందుల కృష్ణ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఈ కార్యక్రమం ఈ గూర్చి ముఖ్యంగా ప్రజలకు మాదకద్రవ్యాల సంబంధిత సమాచారం, సహాయ మార్గాలు మరియు టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి అవగాహన కల్పించింది.

**ప్రధానాంశాలు:** ఆదేశాల ప్రకారం ఈ కార్యక్రమాన్ని ఈగల్ ఐ.జీ.పి శ్రీ ఆకే రవి కృష్ణ, ఐ.పి.ఎస్ మరియు బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐ.పి.ఎస్ ల పర్యవేక్షణలో నిర్వహించారు. చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెనాలి రోడ్ వద్ద జనాలు మరియు స్థలీయ ప్రజలకు ఆపరేషన్ --- చైతన్యం, గరుడ, సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్ వంటి కార్యక్రమాల గురించి వివరించారు. చెరుకుపల్లి ఎస్ఐ , వారి సిబ్బంది మరియు ఈగల్ సెల్ బాపట్ల సభ్యులు ఇందులో పాల్గొని, నేరుగా ప్రజలతో సంప్రదింపులు నిర్వహించారు. గంజాయి సేవించడం లేదా విక్రయించడం వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ఎటువంటి సమాచారముంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయాలని ప్రజలకు సూచించబడింది. అందిచే సమాచారాన్ని పూర్తి గోప్యంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఎన్.డి.పి.ఎస్ (మాదకద్రవ్యాల నిరోధక చట్టం) నిబంధనలు, మాదకద్రవ్యాల వల్ల వ్యక్తుల జీవితం, కుటుంబాలు యొక్క హానికర ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం సృష్టించేందుకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం కావాలని, యువతను ప్రత్యేకంగా రక్షించాలి అనే శక్తివంతమైన పిలుపునిచ్చారు.

**నిర్యాత సూచనలు:** చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి సేవించిన లేదా అమ్మిన వారిపై సంబంధిత క్రిమినల్ కేసులు నమోదు చేసి, రౌడీ షీట్లు ఓపెన్ చేయడం మరియు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలియజేశారు. మద్యం సేవించి రాత్రి పది గంటల తరువాత రోడ్లపై అనవసరంగా తిరిగే వారు లేదా సర్వసాధారణ ప్రజల కోసం ఇబ్బందులు సృష్టించే వ్యక్తులపై కూడా కఠిన చట్ట చర్యలు తీసుకుంటారు.

**సంప్రదించవలసిన వ్యక్తి:** ఎస్ఐ కందుల కృష్ణ తిరుపతిరావు

**సబ్ ఇన్స్పెక్టర్, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్.**

ఇంకా వివరాల కోసం లేదా మీకు ఏదైనా సమాచారం ఇవ్వాల్సి ఉంటే పై చెప్పిన టోల్ఫ్రీ 1972 నంబర్ ద్వారా లేదా చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించవచ్చు.

## ఆడబిడ్డల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి నిజమైన ఆస్తి: ప్రత్తిపాటి


మహిళలు అనారోగ్యం పాలైతే.. ఆ కుటుంబ వృద్ధి నిలిచిపోతుంది.

గ్రామీణ మహిళల ఆరోగ్యంపైనే కుటుంబ సంక్షేమం ఆధారపడి ఉంది.

స్వర్ణగ్రామం -- ఆరోగ్య దర్శిని కార్యక్రమంలో ప్రత్తిపాటి

కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల అవగాహనా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.








అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్.. ప్రత్తిపాటి

**చిలకలూరిపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మహిళల ఆరోగ్యం బాగుంటేనే సమాజం బాగుంటుందని, ఇంటిని ముందుకు నడిపించే స్త్రీ మూర్తులు అనారోగ్యంపాలైతే.. ఆ ఇంటితోపాటు.. సమాజం, తర్వాత రాష్ట్రమే వెనుకబడతాయని శాసనసభ్యులు ప్రత్తిపాట పుల్లారావు తెలిపారు. గ్రామీణ మహిళల ఆరోగ్యంపైనే కుటుంబాల సంక్షేమం ఆధారపడి ఉంటుందన్నారు. శుక్రవారం బొప్పూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏర్పాటు చేసిన స్వర్ణగ్రామం ఆరోగ్య దర్శిని (మహిళలు ఎదుర్కొనే అనారోగ్య సమస్యలు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రత్యేక అవగాహనా శిబిరం) ని జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామసభలో కలెక్టర్, ప్రత్తిపాటి మాట్లాడారు. అనంతరం వారు స్థానిక అంగన్ వాడీకేంద్రాన్ని పరిశీలించారు.

**ఆడబిడ్డల ఆరోగ్యమే ..కుటుంబానికి మహాభాగ్యం...**

ఆడబిడ్డల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి విలువైన ఆస్తి అని, గర్భధారణ, ప్రసవ సమయంలో వారు పడే వేదన మాటల్లో వర్ణించలేనిదన్నారు. మన మనుగడకు కారకులైన మహిళలు ఎంత సంతోషంగా ఉంటే.. ఆ ఇల్లు అంత వృద్ధి చెందుతుందని ప్రత్తిపాటి చెప్పారు. ఇల్లాలి చదువు...ఇంటికి వెలుగన్నది ఎంత నిజమో. ఆడబిడ్డల ఆరోగ్యం.. ప్రతికుటుంబానికి మహాభాగ్యం అనేది అంతే నిజమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అంగన్ వాడీ కేంద్రాలు చిన్నారుల వ్యక్తిత్వ వికాస, ఆరోగ్యరక్షా కేంద్రాలుగా మారాయన్నారు. ప్రభుత్వం అందిస్తోన్న మంచి పౌష్టికాహారంతో చిన్నారులు ఉత్సాహంగా గడుపుతూ, ఆటపాటల్లో మునిగి తేలుతున్నారన్నారు. బాలింతలు, గర్భిణులకు అవసరమైన ప్రత్యేక వైద్యసేవలతో పాటు.. వారి ఆరోగ్యానికి అవసరమైన పోషకాహారాన్ని అంగన్ వాడీలు అందిస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేశ్ 17వేల మంది పైచిలుకు అంగన్ వాడీలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపచేసి, వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని ప్రత్తిపాటి తెలిపారు.

**అత్యవసర సమయాల్లో ప్రత్యేక అవగాహనే రక్షిస్తుంది : కలెక్టర్ కృతికా శుక్లా**

కుక్కలు, పాములు కరిచినప్పుడు, అకస్మాత్తుగా గుండెపోటు సంభవించినప్పుడు, అగ్ని ప్రమాదాలకు గురైనప్పుడు చేయాల్సిన ప్రాథమిక చికిత్సలు, అవసరమైన వైద్య సహాయంపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కృతికాశుక్లా సూచించారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఈ విధమైన వైద్యసేవలపై అవగాహన పెంచుకొని, ప్రతి కుటుంబానికి తెలియచేయాలన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు,బాలింతలు మాత్రమే తీసుకోవాలని, కుటుంబసభ్యులెవరూ దాన్ని తీసుకోకూడదని కలెక్టర్ సూచించారు.

స్వర్ణగ్రామం -- ఆరోగ్యదర్శిని కార్యక్రమానంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా స్థానిక అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి,చిన్నారులు..బాలింతలు.. గర్భిణులకు అందుతున్న సేవలు, పౌష్టికాహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో ప్రత్యేకంగా ముచ్చటించి, కాసేపు వారితో గడిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు అంబటి సొంబాబు, గుంటి కోటేశ్వరరావు, గుంటి హరిబాబు, గంగా శ్రీనివాసరావు , డిప్యూటీ కలెక్టర్ బి లీలారాణి, ఎంపిడిఓ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల డీలర్లు యమ్ ఆర్ పి కి మించి అమ్మితే లైసెన్సును రద్దు చేస్తాం: యన్.మోహన్ రావు






**గుంటూరు ( ఎబి నెట్వర్క్ ) జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు వ్యవసాయ సబ్ డివిజన్లోని ఏడు మండలాల లోని ఎరువుల డీలర్లతో గుంటూరు జిల్లా లోని కృషి భవన్లో,సహాయ వ్యవసాయ సంచాలకులు యన్.మోహన్ రావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారిని అయిన శ్రీమతి ఎమ్. పద్మావతి గారు మాట్లాడుతూ సబ్ డివిజన్లోని ఎరువుల డీలర్లు అందరూ కూడా విధిగా ఈ ఖరీఫ్ సంవత్సరం నుండి ఏ.పీ. ఏ.ఐ.ఎం.ఎస్ యాప్ ద్వారా మాత్రమే యూరియా డిఏపి ఎరువులు రైతు సోదరులకు అందించాలని తెలిపారు, ప్రతి ఒక్క డీలర్ కూడా రైతు సోదరులని వారు వేయిపోయే పంట తెలుసుకొని పంటవారీగా విస్తీర్ణం వారీగా ఎరువులు ఇవ్వాలని తెలిపారు, మిగతా ఎరువులు అయినటువంటి కాంప్లెక్స్ చెరువుల్ని ఎప్పటిలాగే ఇవ్వొచ్చని తెలిపారు, ముఖ్యంగా ఎరువుల డీలర్లు ఎవరూ కూడా యూరియా, డి ఏ పి ఎరువులను యమ్ ఆర్ పి ప్రైస్ కంటే ఎక్కువ అమ్మితే, వారి యొక్క లైసెన్సుల్ని సస్పెండ్ చేసి శాశ్వతంగా లైసెన్స్ లని రద్దు చేయటం జరుగుతుందని తెలియజేశారు,ఈ ఖరీఫ్ లో రైతులకి యూరియా డిఏపి మరియు ఎరువులు ఎటువంటి కొడతలేదని తెలియజేశారు, ఎరువుల డీలర్లు అందరూ కూడా ఓటీపీలు చెప్పటం ఆలస్యం అయినప్పుడు, విధిగా ూ1 డివైసులు బయోమెట్రిక్ ద్వారా ద్వారా రైతులకు ఎరువులు ఇవ్వాలని తెలియజేశారు, యూరియా మరియు డిఏపి ఎరువులకి ఎటువంటి లింక్ ఎరువులు కలిపి అమ్మ రాదని తెలిపారు,రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు కూడా అందకూడదని తెలియజేశారు,అలాగే ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు యన్. మోహన రావు మాట్లాడుతూ ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1985 ప్రకారం ప్రతి ఎరువుల డీలర్లు కూడా వారి యొక్క షాపుల్లో స్టాక్ బోర్డు కనపడేటట్టు పెట్టాలి అని,లైసెన్స్ ని అందరికీ తెలిసేటట్టు ప్రదర్శించాలి అని,మరియు స్టాక్ రిజిస్టర్ లు మెయింటైన్ చేయాలని,ప్రతి ఎరువులను కూడా ఫారం '0' లు ఇంక్లూజన్ చేసుకొని ఎరువుల అమ్మాలని తెలియజేశారు,ప్రతినెల 5వ తారీఖు లోపు స్టాక్ రిపోర్టులను స్థానిక వ్యవసాయ అధికారికి అందజేయాలని తెలియజేశారు,ఎరువుల డీలర్ల యొక్క స్టాక్ వివరాలు ఫిజికల్ స్టాక్ కి ఐఎఫ్ యమ్ ఎస్ కి తేడా లేకుండా చూసుకోవాలని తెలియజేశారు, యూరియా ఎరువుల్ని పంట వారీగా, విస్తీర్ణం వారీగా రైతులకి మూడు విడతలుగా అందజేయాలని తెలియజేశారు, ఈ సమావేశంలో జె డి ఏ ఆఫీస్ ూ. గౌతమ్ ప్రసన్న మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి బయో స్టిములంట్స్ ను తమ యొక్క లైసెన్సులో ఫార్మ్ '0' లను ఇంక్లూజ్ చేసుకుని అమ్మాలని తెలియ చేశారు, ఇంకా ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు రమణ, కిషోర్, సుబ్రహ్మణ్యం, వాసంతి, సుగుణ బేగం, సునీత, లక్ష్మి మరియు గుంటూరు సబ్ డివిజన్ లోని ఏడు మండలాల ౹ూజూ, +ణజమీ, +=ూమీ=జు మరియు ఎరువుల డీలర్స్ అందరూ హాజరయ్యారు..

## దైవజనులు ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడుకోవాలి




**దోర్నాల జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా క్రీస్తు సంఘ సువార్తికుల చారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చాట్ల గంగయ్య, అధ్యక్షులు చిలక ఇజ్రాయిల్, గౌరవ సలహాదారులు తాతపూడి హెన్రి పాల్.శనివారం మార్కాపురం టౌన్ లో కరెంట్ ఆఫీస్ దగ్గర ఉన్న క్రీస్తు సంఘం శిష్యుల శిక్షణ కేంద్రం (మేడగది) నందు జిల్లా క్రీస్తు సంఘ సువార్తికుల చారిటబుల్ సొసైటీ రిజి 146/2026 నెలవారి సహవాస కూడిక జరిగినది. ఈ కార్యక్రమం సొసైటీ ట్రెజరర్ భూదాల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగినది, గౌరవ సలహాదారులు హెన్రి పాల్ వాక్యపరిచర్య చేస్తూ యేసుక్రీస్తు ప్రభువును తన శిష్యులు ఏ విధంగా అయితే వెంబడించి ఆయన సువార్తను బోధిస్తూ ప్రకటించారో అలాగే సువార్తికులు అందరూ కూడా సువార్త ప్రచారాన్ని చేయాలని వాక్యం ద్వారా బోధించడం జరిగినది, గౌరవ అధ్యక్షులు చిలక ఇశ్రాయేలు వాక్యం బోధిస్తూ సువార్తికులు అందరూ కూడా తమ్మును తాము తగ్గించుకొని గర్వము, మత్సరము ఏమి లేకుండా సహోదరులందరూ ఐక్యత కలిగి సమాధానముతో వాక్యాన్ని బోధించాలని బోధించడం జరిగినది, సొసైటీ అధ్యక్షులు చాట్ల గంగయ్య మాట్లాడుతూ దైవజనులు ఆత్మ కరిగించు ఐక్యతను కాపాడుకోనుటకు జాగ్రత్త పడాలి అని సహోదర ప్రేమ కలిగి జీవించాలని బోధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సెక్రెటరీ పల్లె బాబు, సెక్రెటరీ ముండ్ల చిన్నకోటయ్య, ఈసీ మెంబర్ పుప్పాల డేవిడ్, కత్తి బాబు రావు, వేల్పుల ప్రభు దాసు కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడటం జరిగినది, ఈ కార్యక్రమంలో చిలక పెద్దకోటయ్య, చాట్ల ఇర్మియ, బూదాల జాన్ బాబు, ఎనిబెర కోటయ్య, కొదమల విక్టర్, ముండ్ల రమేష్, నరసయ్య, ఏలీయా, సురేష్ బాబు జిల్లా వ్యాప్తంగా ఉన్న నాలుగు నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో క్రీస్తు సంఘ సువార్తికులు పాల్గొనడం జరిగినది.

# కండ్రిగ పేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీలు కంచాలు, స్టీలు గ్లాసులు బహుకరణ

**ఆలమూరు,జూలై 25(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం ఆలమూరు కండ్రిగ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు చేతుల మీదుగా పాఠశాల పూర్వపు విద్యార్థి గుత్తుల రాధాకృష్ణ సుమారు 5000 రూపాయిల ఆర్థిక సౌజన్యముతో సమాకూర్చిన స్టీలు కంచాలు, స్టీలు గ్లాసులు విద్యార్థులందరికీ గుత్తుల వెంకట్రావు సమక్షంలో బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మధ్యాహ్న భోజనం చేయడానికి ,మరియు సురక్షితమైన మంచినీటిని తాగడానికి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని రాధాకృష్ణ ను మరియు శుభతిధి శుభదిన్ భోజనాల్లో భాగంగా తల్లిదండ్రులకు, విద్యార్థులందరికీ పసందైన విందు భోజనం ఏర్పాటు చేసిన సూరపరెడ్డి సూర్యనారాయణ ని అభినందించారు. ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలను తల్లుల ఖాతాలలో జమ చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల ద్వారా ప్రతి విద్యార్థికి అవసరమైన యూనిఫాంతో పాటు విద్యాసామగ్రిని ప్రభుత్వం ఉచితంగా అందించిందని వాటిని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకుని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులందరూ లీప్ యాప్ పై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్ ,మాజీ ఏఎంసి చైర్మన్ నల్ల బాబు,మాజీ జెడ్పిటిసి సభ్యులు రామానుజుల శేషగిరిరావు, ఏఎంసి వైస్ చైర్మన్ కేతా రాంబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త సూరపరెడ్డి సూర్యనారాయణ, ఆలమూరు జనసేన పార్టీ నాయకులు చల్లా వెంకటేశ్వరరావు , సిరిగినీడి పట్టాభి,విద్యాకమిటీ చైర్ పర్సన్ అరవాలమ్మ,ఎక్స్ అఫీషియో సభ్యులు గోపి,కిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దరి శ్రీనివాసరావు, సహోపాధ్యాయులు పిల్లి రాంబాబు ,సి.ఆర్.ఎంటి వెంకట జ్యోతి, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## ఇండియా అండర్-15 గోల్ షాట్ బాల్ జట్టుకు ఎంపికైన మడికి గ్రామానికి చెందిన ఉండ్రాసపు విలియం కేరీ



**ఆలమూరు,జూలై 25 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఉండ్రాసపు సుందర విజయ్ దంపతుల కుమారుడు ఉండ్రాసపు విలియం కేరీ భారత క్రీడా రంగంలో అరుదైన ఘనత సాధించాడు. హిందుస్థాన్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విలియం కేరీ, భారత అండర్-15 గోల్ షాట్ బాల్ జట్టుకు ఎంపికై తన ప్రతిభను చాటుకున్నాడు.ఇటీవల గోల్ షాట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన అధికారిక జాబితాలో విలియం కేరీ పేరు చోటు చేసుకుంది. భారత్ తరపున భూటాన్‌తో జరిగే ఇంటర్నేషనల్ గోల్ షాట్ బాల్ ఛాంపియన్‌షిప్--2026లో ఆగస్టు 24వ తేదీన జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నాడు. ఇదే అతని తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. చిన్న వయస్సులోనే క్రమశిక్షణతో సాధన చేస్తూ జాతీయ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన విలియం కేరీ విజయం మడికి గ్రామానికి, కోనసీమ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. అతని కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి బలమైన పునాది అయ్యాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా విలియం కేరీకి గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేస్తూ, అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి విజయాన్ని అందించాలని ఆకాంక్షించారు. భారత జెండాను మరింత ఎత్తుకు ఎగరవేసి స్వర్ణ పతకం సాధించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన : కురుపాటి గణేష్...!



**హైదరాబాద్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శి, అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు..ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు..ఈ సమావేశంలో ప్రధానంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాలు, ఎస్సీ విభాగం బలోపేతం, మరియు క్షేత్రస్థాయిలో పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు..ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ...డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ సమర్థవంతమైన నాయకత్వం, మార్గదర్శకత్వం జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో స్ఫూర్తిదాయకం..నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని, ముఖ్యంగా ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యలపై పోరాడటానికి నిరంతరం కృషి చేస్తాం..రాబోయే రోజుల్లో అధిష్ఠానం పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, ఎస్సీ విభాగం ప్రతినిధులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు క్యాబినెట్ నో..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌ను పట్టించుకోకుండా, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ )లో భారీ ప్రక్షాళన చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ఎన్ టి ఏ లోని 47 మందిని తొలగించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే విద్యాశాఖ కార్యదర్శి వినీత్ జోషిపై కేంద్రం బదిలీ వేటు వేసింది. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సీజేపీ నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

## కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
## జంతర్ మంతర్ దారులన్నీ మూసివేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం.. జంతర్ మంతర్ దారులన్నీ మూసివేత ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న విద్యార్థులు, సీజేపీ (సిజెపి) నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నీట్ (నీట్) ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనల కారణంగా జంతర్‌మంతర్‌కు వెళ్లే ప్రధాన రహదారులను ఢిల్లీ పోలీసులు మూసివేశారు. అయితే ఎలాంటి ఆంక్షలు విధించినా ఉద్యమం ఆగదని, మంత్రి రాజీనామా చేసే వరకు నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ స్పష్టం చేసింది.

## మొర్జంపాడు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు





**మాచవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ పూజారి రామా నాయక్ ఆధ్వర్యంలో అభిషేకాల అనంతరం స్వామివారిని వివిధ రకాల వెండి, బంగారు ఆభరణాలతో నూతన వస్త్రాలతో ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు అనంతరం భక్తులకు దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు అందజేశారు. దేవస్థాన ప్రాంగణంలో భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అలాగే మాచవరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అలాగే చెన్న మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు

## మునుగోడు నియోజకవర్గ ప్రజలు, రైతాంగం సుఖసంతోషాలతో ఉండాలి : కురుపాటి గణేష్...!

శ్రీ చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు





**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, చండూరు పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ చింతల ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ పురోహితులు మోదుగు మల్లేష్ ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు..అనంతరం కురుపాటి గణేష్ మాట్లాడుతూ...తొలి ఏకాదశి అత్యంత పవిత్రమైన రోజని, ఈ శుభదినాన మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలందరికీ, ముఖ్యంగా రైతు సోదరులకు సకల శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు..మునుగోడు నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతాంగం పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు..ప్రతి ఇంటా సంతోషం నిండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆంజనేయ స్వామి వారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు మోదుగు మల్లేష్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్వాగతం కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ మాధవీ లతలకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.

## మల్లవోలు లో కుక్కల స్వైర విహారం ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

చర్యలు తీసుకుంటాం కార్యదర్శి వెంకటస్వామి



**మాచవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మల్లవోలు గ్రామంలో గత రెండు రోజులుగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గ్రామంలో చిన్నారులపై మహిళలపై దాడులు చేస్తూ కరుస్తూ ఇబ్బందులు పెడుతున్నాయి ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామిని అడగగా శనివారం నేరుగా గ్రామానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు త్వరలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి కుక్కల బెడద నుండి గ్రామస్తులు కాపాడుతామని వారికి హామీ ఇచ్చారు. కుక్క కాటు గురైన వారు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యంతో పాటు ఇంజక్షన్ తీసుకోవాలని కార్యదర్శి వెంకటస్వామి సూచించారు

## ఈనెల 30న చింతపల్లిలో సిపిఐ కౌన్సిల్, సమితి సమావేశం

అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి "పొట్టిక సత్యనారాయణ"




**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 30న చింతపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్, సమితి సమావేశం నిర్వహిస్తున్నట్లు అల్లూరు జిల్లా సీపీ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఆదివాసీలను నిర్వాసితులు చేసే హైడ్రోపవర్ ప్రాజెక్టు, బాక్సైట్, 1/70 చట్టం, జీవో నెంబర్ 3 సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు అలాగే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేసే పోరాటాలు పార్టీ అంతర్గత నిర్మాణం పై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కౌన్సిల్, సమితి సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని పోట్టిక సత్యనారాయణ కోరారు

## జనగణన హ్యాండ్‌బుక్ తయారీలో నాణ్యత, పాటించాలి

జిల్లా కలెక్టర్ ఢ ప్రధాన జనగణన అధికారి ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సమాచార సేకరణలో నాణ్యత, ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పాటించాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనగణన అధికారి ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శనివారం కామారెడ్డి కలెక్టరేట్‌లో క్షేత్రస్థాయి సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక, పరిపాలనా వివరాలకు ప్రామాణిక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి సమాచారాన్ని సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. శిక్షణలో అందించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, రెవెన్యూ, ప్రణాళిక (ప్లానింగ్) తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. నాణ్యమైన సమాచారంతో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను సకాలంలో సిద్ధం చేయడం ప్రతి అధికార బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అడిషనల్ కలెక్టర్ ఎన్ వై గిరి, హైదరాబాద్‌కు చెందిన జనగణన అధికారి రమణ, సి.పి.ఓ రఘునందన్, సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొని, సిబ్బందికి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించి అవసరమైన సూచనలు చేశారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమకొండ కోటను సందర్శించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక గడికోటను హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ మాధవి లత లు దోమకొండ గడిపోటలోని పురాతనమైన మహదేవుని ఆలయంలో పూజలు నిర్వహించారు. శిల్పకళావృత్తి నైపుణ్యాన్ని, పురాతన చెక్కడాలను, దోమకొండ గడికోట, సామ్రాజ్య చరిత్రను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడికోట కట్టడాలని తిలకించారు. గడికోట కట్టడాలపై నేటికీ చెక్కుచెదరకుండా పురాతన కట్టడాలు చూసి ఆనందించారు. గడిపూట లోనే గంటపాటు తిలకించి తిరిగి హైదరాబాద్ నగరం కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి , నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తులు, గడికోట ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 27న చీడిపాలెంలో గ్రీవెన్స్

ఎంపీడీవో "జెడివి ప్రసాద్ రావు"




**కొయ్యూరు అల్లూరు జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27న మండలంలో చీడి పాలెం సచివాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొంటారని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించే అవకాశం ఏర్పడుతుందని ఈ అవకాశాన్ని మండల వాసులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ రావు కోరారు

## హైకోర్టు న్యాయమూర్తులకు ఘన స్వాగతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తులు జస్టిస్ మాధవీ లత ఘ్రుఖుతీబ, జస్టిస్ లక్ష్మీనారాయణ గారు, జస్టిస్ ప్రవీణ్ కుమార్ గారు, గారికి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి. ముక్తిదా గారు, జిల్లా న్యాయాధికారులు గౌరవ న్యాయమూర్తులను ఆహ్వానించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ గారు పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.వి.ఎన్. భారత లక్ష్మి గారు, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల న్యాయాధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని గౌరవ న్యాయమూర్తులకు ఆత్మీయ స్వాగతం పలికారు. తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించి వివిధ న్యాయస్థానాల పనితీరు, న్యాయ పరిపాలనకు సంబంధించిన కార్యక్రమాలను పరిశీలించనున్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నీట్ పేపర్ లీక్ అంశం వ్యవహారంలో రాజీనామా. కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమంతో దిగొచ్చిన ధర్మేంద్ర ప్రధాన్ - ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి డిమాండ్‌గా పెట్టిన సీజేపీ. నీట్ పేపర్ లీక్ జరిగినప్పటి నుంచి దిల్లీ జంతర్మంతర్ వద్ద తీవ్ర ఆందోళనలు - సీజేపీ విధించిన డెడ్లైన్ లోగానే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా - కాసేపట్లో మరో దఫా చర్చలు జరగాల్సి ఉండగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా.

## విద్యార్థి, యువజనుల పోరాటాలతో దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం



**చిలకలూరిపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన ఉద్యమాల విజయమని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని పేర్కొన్నారు.అయితే, మంత్రి రాజీనామాతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదన్నారు. దేశవ్యాప్తంగా ప్రవేశ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలకు కారణమైన (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) ను పూర్తిగా రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, ప్రవేశ పరీక్షల నిర్వహణ బాధ్యతను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించి, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరీక్షలు నిర్వహించే విధానాన్ని అమలు చేయాలని ఏఐవైఎఫ్ కోరింది.

అఖండ భూమి

ఆదివారం 26- 07 - 2026

# స్వర్ణముఖి పొర్లుకట్లను పరిశీలించిన తహసీల్దార్ జై జై రావు



**నెల్లూరుజిల్లా కోట మండలం కోట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా కోట మండలం పుచ్చలపల్లి పంచాయతీ పరిధిలోని దైవాలదిబ్బ గ్రామంలో స్వర్ణముఖి నదిపై ఉన్న పొర్లుకట్లను కోట తహసీల్దార్ జై జై రావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో పొర్లుకట్ల పరిస్థితిని, నీటి ప్రవాహాన్ని, గ్రామానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలను ఆయన పరిశీలించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారి వంజివాక కూడా తహసీల్దార్‌తో కలిసి పరిశీలనలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల నుంచి స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# "పార్టీ బలోపేతానికి సహకరించండి.. కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ రెడ్డిని కలిసిన నూతన సమన్వయకర్త బూదూరు గురవయ్య"



**నెల్లూరుజిల్లా కోటమండలం కోట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కోట వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మండల కన్వీనర్ పలగాటి సంపత్ రెడ్డి గారిని కలిసిన గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త శ్రీ బూదురు గురవయ్య గారు సంపత్ రెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ ని బలోపేతం చేయుటలో నా వంతు కృషి చేస్తానని సమన్వయకర్త గురవయ్య గారితో గారితో చెప్పడం సమన్వయకర్త తో పాటు 24 సొసైటీ మాజి డైరెక్టర్ మరియు చెన్నూరు పంచాయతీ మాజీ వైస్ ప్రెసిడెంట్ ముప్పాళ్ళ చంద్రమోహన్ రెడ్డి, దే గపూడి వేణు రెడ్డి, దేగపూడి కృష్ణ రెడ్డి (మండల వైస్ ప్రెసిడెంట్) ఇందుకూరు జనార్ రెడ్డి( మండల ప్రధాన కార్యదర్శి) మనుబోలు కృష్ణయ్య( మండల కార్యదర్శి), ఎల్లంరాజు ప్రభాకర్ రాజు, విద్యాసాగర్ కొట్టు అశోక్, దయాకర్ యాదవ్, మల్లి రమేష్, యనమల రమేష్ ఉన్నారు

# తొలి ఏకాదశి సందర్భంగా పాండురంగ స్వామి రథోత్సవం





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం నగర శివార్లలోని తపోవనంలో గల శివశక్తి సాయి ఆలయం లో తొలి ఏకాదశి పురస్కరించుకొని రుక్మిణి సమేత పాండురంగస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం తెల్లవారుజాము నుండి సాయినాథుని మూలాలువిరాట్ కి రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కోందదరామస్వామి భజన బృందం , మాతృ మండలి బృందం శ్రీరాములు నిర్వహించిన భజన, శివమ్మ కోలాటం బృందం, చెక్కభజన కార్యక్రములు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ రాములు, దేవేంద్ర, , సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ దేవాలయ కమిటీ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి నాగరాజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి



**బోనకల్ మండల జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో నిర్వహించిన సోలార్ విద్యుత్‌పై రైతు స్థానిక వేదికలో శనివారం సమీక్ష సమావేశానికి హాజరైన ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ గ్రామంలోని తీవ్రమైన తాగునీటి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఒకే వెల్ (ఓపెన్ వెల్) నుంచి నీటిని సరఫరా చేస్తున్నందున నీటి కొరత తీవ్రంగా ఉందని తెలిపారు.గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో కొత్త బోర్‌వెల్‌ను తవ్వించి, దానిని ప్రస్తుతం ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు అనుసంధానం చేయడం ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వినతిపత్రంలో వివరించారు.గ్రామంలో ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ మరియు బోస్ బొమ్మ సెంటర్ లలో మంచినీటి కొత్త ఎక్కువగా ఉన్నదని, అలాగే గత కొంతకాలంగా వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదల కారణంగా నీటి సమస్య మరింత తీవ్రమైందని, గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేసి కొత్త బోర్‌వెల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని ఈ సందర్భంగా మరోసారి విజ్ఞప్తి చేశారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాహుల్ గాంధీ విజయం...!

నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత




**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీక్ పై ఉద్యమిస్తున్న విద్యార్థి యువతకు మద్దతుగా శనివారం నాడు నల్లగొండ క్లాక్ టవర్ వద్ద సంఘీభావంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది..టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది..రాహుల్ గాంధీ సాహసోపేతమైన పోరాటానికి కేంద్రం తలవంచి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అన్నారు..విద్యార్థి యువతకు తోడుగా రాహుల్ గాంధీ మద్దతు తెలపడంతో మోడీ సర్కార్ తలవంచిందని పేర్కొన్నారు..విద్యార్థి యువత నిజమైన దేశభక్తులని వారి పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని అన్నారు..2029 లో ప్రజయుధానికి మోడీ సర్కార్ గద్దె దిగక తప్పదని రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడం ఖాయమని అన్నారు..25 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు చీకటిలోకి నెట్టిన మోడీ పార్లమెంటులో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు..విద్యార్థులను గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ సుధ బాల కృష్ణ, వైస్ చైర్మన్ భార్గవ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బోడ సామి, చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, జడల చిన్న మల్లయ్య, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ, ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి, మేకల రాజేందర్రెడ్డి, గుడిపాటి లక్ష్మీ నరసయ్య, మాద యాదగిరి, రఘు మారెడ్డి, పున్న పవన్ కుమార్, లింగాల వెంకన్న, పగిళ్ల రాజు, చల్లపల్లి గౌతమ్, ధమనూరి అశోక్, పగిళ్ల శివ, వేముల గోపీనాథ్, జమ్ముా అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెరుమండ్ల నరేష్, ఇందనూరి శ్రీను, జోలం మహేష్, హరీష్ దొండ రమేష్ యాదవ్, చింతమల వెంకటయ్య, మహేష్, కాటం వెంకన్న, మధు ప్రసాద్, బలం మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఎన్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు....

# నల్లగొండ నుండి బొయ్య ఉట్టకు రూ.కోటి 60 లక్షలతో రోడ్డు కు శంకుస్థాపన

పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ " గిడ్డి ఈశ్వరి"



**కొయ్యూరు అల్లూరు జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో ఏళ్లుగా రహదారికి నేర్చుకుని ప్రాంతానికి కూడా పక్కా రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు. శనివారం మండలంలో నల్గొండ నుండి బోయ్య ఉట్ట తారు రోడ్డు నిర్మాణానికి కోటి అరవై లక్షలు పీఎం జన్మన్ నిధులు మంజూరు కావడంతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యంలో మారుమూల రహదారులు అభివృద్ధికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆమె అన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ డబ్బులు వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ఆమె పేర్కొన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఆకాంక్షించారు. మన్యంలో మరింత అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే జరుగుతుందని ఆమె తెలిపారు. సంక్షేమం అభివృద్ధి సమపాలల్లో ముందుకు తీసుకు వెళ్తూ ప్రజల మందలలో పొందుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ ఆశీర్వదించాలని అనుకోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బోర్రా నాగరాజు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట వీర సత్యనారాయణ (దొరబాబు) కో-ఆపరేటివ్ చైర్మన్ సుమ్మల సాంబశివరావు, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షురాలు గాం రమాదేవి, క్లస్టర్ ఇన్చార్జి బోనంగి సత్యవతి కో-ఆపరేటివ్ డైరెక్టర్ రీముల చంద్ర రావు, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రంగి రాజేశ్వరి, తోకల దేవి, కే వరలక్ష్మి, రామనాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్య వేణి, జంపా రమణ, కీర్తి కుమార్, పాడి వెంకటేష్ వెంకటేష్, యూనిట్ ఇన్చార్జ్ లోకా సింహాచలం, పల్లి కృష్ణం నాయుడు గ్రామ కమిటీ అధ్యక్షులు పల్లె అప్పారావు కార్యదర్శి పోట్టిక సింహాచలం, బూత్ కన్వీనర్ పాయింట్ భీమరాజు గ్రామస్తులు పాల్గొన్నారు

# విద్యార్థుల పోరాట విజయానికి జేజేలు: సిఐటియు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్

ప్రజా పోరాటాలే పాలకులను తలవంచిస్తాయి!



**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజనులు సాగించిన నిరంతర, సమరశీల పోరాటం చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. ఈ ఉద్యమ ఒత్తిడికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థికి, యువతకు, ప్రజాస్వామ్య శక్తులకు సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తోంది. నీట్ పేపర్ లీకేజీ కేవలం పరీక్షా నిర్వహణలో జరిగిన తప్పిదం కాదు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చిన కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితం. వేలాది కుటుంబాల ఆశలను, లక్షలాది విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకున్న ఈ అవినీతి వ్యవస్థపై దేశవ్యాప్తంగా ఉద్భవించిన ప్రజాగ్రహం పాలకులను వెనక్కి తగ్గేలా చేసింది. ఉద్యమాన్ని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం పోలీసు బలగాలను ఉపయోగించింది. విద్యార్థులపై లాఠీచార్జీలు, అక్రమ అరెస్టులు, బెదిరింపులు, దుష్ప్రచారాలకు పాల్పడింది. అయినప్పటికీ సత్యం కోసం, ప్రజాస్వామ్యం కోసం, తమ భవిష్యత్తు కోసం యువత వెనక్కి తగ్గలేదు. ఈ పోరాటం మరోసారి ఒక సత్యాన్ని నిరూపించింది--- ప్రజలు ఐక్యంగా పోరాడితే ఎంతటి అధికార అహంకారమైనా తలవంచక తప్పదు. ఇది కేంద్రంలోని బీజేపీ--మోడీ ప్రభుత్వానికి మరో గుణపాఠం. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయించిన రైతాంగ పోరాటం ఒక చారిత్రక పాఠమైతే, ఇప్పుడు విద్యను కాపాడిన విద్యార్థుల ఉద్యమం మరో చారిత్రక గుణపాఠంగా నిలిచింది. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ అహంకారంతో ముందుకు సాగితే కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, ఉద్యోగులు కలిసిన ప్రజా ఉద్యమాల ముందు ఏ ప్రభుత్వమూ నిలవలేదని ఈ పోరాటం మరోసారి చాటిచెప్పింది. ఈ పోరాటానికి సంఘీభావం తెలిపిన ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, మేధావులు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల రాజకీయ శక్తులందరికీ సిఐటియు అభినందనలు తెలియజేస్తోంది. ఈ ఐక్యతే రానున్న రోజుల్లో దేశాన్ని ప్రజా వ్యతిరేక విధానాల నుంచి రక్షించే ప్రధాన బలంగా మారాలి. నీట్ పేపర్ లీకేజీలకు కారణమైన విద్యా ప్రైవేటీకరణ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వ్యవస్థను సమూలంగా పునఃసమీక్షించి పారదర్శకమైన ప్రజా పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చే నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులకు చట్టబద్ధమైన కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ తదితర చట్టబద్ధ హక్కులను కల్పించాలి. కనీస వేతనాల అమలు, కార్మికుల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, విద్యార్థుల పోరాటం సాధించిన విజయ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, ఉద్యోగులు, యువజనులు, ప్రజాస్వామ్య శక్తులన్నింటినీ సమీకరించి ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమం తరహాలో మరింత విస్తృతమైన, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సి వస్తుందని సిఐటియు అనంతపురం జిల్లా కమిటీ హెచ్చరించింది. ప్రజల న్యాయమైన డిమాండ్లను విస్మరించే ప్రభుత్వాలకు ప్రజా ఉద్యమాలే సరైన సమాధానమని పేర్కొంది.

# గర్భిణి తొలగింపుపై చంద్రబాబు, లోకేశ్ లకు బాధితులు ఫిర్యాదు

బాధితులకు న్యాయం చేస్తామని అధినేతల హామీ

"కాకూరి లోవ దేవి", "కాకూరి సుధారాణి"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** వర్గ రాజకీయాల కక్షసాధింపులో భాగంగానే తమ ఉద్యోగాలు తీసేశారంటూ బాధితురాలు కాకూరి లోవ దేవి కాకూరి సుధారాణి రంపచోడవరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లను కలిసి ఫిర్యాదు చేసామని తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి కనుసన్నల్లోనే ఈ కక్షసాధింపు చర్యలు జరిగినట్లు బాధితులు తెలిపారు. లోవదేవికి వీఆర్పీ ఉద్యోగం వస్తే విధుల్లోకి తీసుకోవద్దని గిడ్డి ఈశ్వరి స్వయంగా ఏపీవోకు ఆదేశాలు జారీ చేశారని వారు ఆరోపించారు.ఈ రాజకీయ కక్షల పుణ్యమే సుధారాణి పాలిట శాపంగా మారింది. సుధారాణి ఏడు నెలల గర్భవతిగా ఉన్న సమయంలో.. కడుపులో బిడ్డ చనిపోయి, నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతూ చికిత్స పొందుతున్న దయనీయ స్థితిలో ఉన్నారని కనీస మానవత్వం కూడా ప్రదర్శించకుండా అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆమెను విధుల నుంచి తొలగించారని తెలిపారు 7,500 పనిదినాలను చేరుకోలేదనే సాకుతో ఏపీవో అప్పలరాజు ఈ అన్యాయానికి పాల్పడ్డారని బాధితులు వాపోయారు.ఈ అక్రమ తొలగింపును నిరసిస్తూ సుధారాణి, అక్క లోవదేవి మండల పరిషత్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టమన్నారు. అయితే, ఈ నిరసనను అణచివేసేందుకు కొయ్యూరు ఎంపీడీవో జీడీవీ ప్రసాద్.. లోవదేవిని అక్కడి నుంచి తొలగించాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు

**చంద్రబాబు, లోకేశ్‌ల స్పందన**

ఈ వ్యవహారం వెనుక ఉన్న వర్గ రాజకీయాలు, గిడ్డి ఈశ్వరి పాత్రను లోవదేవి నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు వివరించారు. బాధితురాలిని చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. "నీ నిరసన కార్యక్రమంపై నాకు ముందస్తు సమాచారం ఉంది" అని అనడంతో ఆమె అవాక్కయ్యారు. అనంతరం జరిగిన పూర్తి వివరాలను వివరిస్తూ.. తాము 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 24,391 పనిదినాలు చేయించడం జరిగిందని, దీనివల్ల సెకండ్ వీఆర్పీ అర్హత కూడా వచ్చిందని స్పష్టం చేశారు. స్థానిక నాయకుల రాజకీయ కక్షసాధింపు చర్యలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**భరోసా ఇచ్చిన అధినేతలు:** బాధితురాలి గోడును ఆలకించిన చంద్రబాబు, లోకేశ్‌లు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని భరోసానిచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు లోవదేవి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో సమూల మార్పులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు బద్రి





**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం శృంగరాయుని పాలెం గ్రామంలో జరిగిన తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెరిక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి వీరభద్రరావు బద్రి ఈ కార్యక్రమంలో చైర్మన్ వనపర్తి బద్రి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయ్యిందని తల్లికి వందనం ప్రతి ఇంట ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం వేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని. నేడు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి ఆలోచన విధానాలతో ప్రభుత్వ విద్యా విధాన నూతన వరవడితో కార్పొరేట్ విద్యాసంస్థలకు పోటీగా ప్రభుత్వ విద్య విధానం అభివృద్ధి చెందిందని. ఈ మెగా పేరెంట్స్ కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య అవగాహన పెంచి పిల్లలకు మంచి విద్యను, వసతులను కల్పించాలని మంచి సంకల్పంతో నెరవేస్తున్నారని, నేడు యువనేత నారా లోకేష్ తలపెట్టే నూతన విధానంతో తల్లిదండ్రులు మమేకమై పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించడంలో భాగస్వాములు కావాలని కోరిది. ఈ కార్యక్రమంలో చైర్మన్ వనపర్తి బద్రి గారు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించరి. విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పట్టు చంటిబాబు గారు. తిరుమల సత్యానందం గారు, బొజ్జపు శ్రీను గారు,వీజూాషి గరగా గోవింద్, తెలుగుదేశం పార్టీ మాజీ మండల కార్యదర్శి గొడే బాల గారు, విద్యా కమిటీ చైర్మన్ పిల్ల అప్పారావు గారు, తెలుగుదేశం నాయకులు గోడే బోసు గారు వనపర్తి జోగేంద్ర, సతీష్ తదితరులు పాల్గొనేరి

# నాలుగేళ్ల చిన్నారి మోసెస్ రాయల్ కు వైద్య పరీక్షల నిమిత్తం రెండు లక్షల అందించిన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్





అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ప్రతి ఒక్కరు అండగా నిలబడండి.... ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడకు చెందిన నాలుగేళ్ల చిన్నారి మోసెస్ రాయల్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. వైద్య పరీక్షలకే నాలుగు లక్షల రూపాయలు అవుతుందని తెలిసి కుటుంబ సభ్యులు కలెక్టర్ కార్యాలయానికి వచ్చి గోడు వెళ్లబోసుకున్నారు. అక్కడే ఉన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెంటనే స్పందించారు. నాలుగు లక్షలలో రెండు లక్షల రూపాయలు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా వైద్య పరీక్షలకు అందజేస్తామని భరోసా ఇచ్చారు. అప్లికేషన్ తీసుకురావాలని చెప్పడంతో వారు జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. అప్లికేషన్ అందిన వెంటనే ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి కి ఎమ్మెల్యే ఫోన్ చేసి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయ చెక్కును వారి చేతుల మీదుగా అందించారు. వైద్యులు సూచించిన ప్రకారం చిన్నారికి మలేషియా లో పరీక్షలు చేయించాల్సి ఉంది. ఆ తర్వాత చికిత్స కోసం కోటిన్నర రూపాయలు అవసరం. ఇంత పెద్ద మొత్తం సామాన్య కుటుంబానికి భారం.

**జ్యోతుల నెహ్రూ పిలుపు**

ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, కూటమి నాయకులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈ చిన్నారి భవిష్యత్తు మన చేతుల్లో ఉంది. ప్రతి ఒక్కరూ మోసెస్ రాయల్ కు అండగా నిలబడాలి. సింగపూర్ పరీక్షల తర్వాత అవసరమయ్యే కోటిన్నర రూపాయల చికిత్సకు అందరం కలిసి ఆర్థిక సహాయం అందించి ఈ బాబు ప్రాణాలు కాపాడుదాం" అని ఆయన కోరారు. మానవత్వంతో ముందుకు వచ్చి వైద్య పరీక్షలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబానికి చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## గంజాయి అక్రమ రవాణాపై డ్రోన్‌తో పోలీసుల నిఘా

-భీమవరం చెక్‌పోస్ట్, అంతాడ, బంగారమ్మపేట మార్గాల్లో విస్తృత తనిఖీలు

-అనుమానాస్పద సమాచారం వెంటనే అందించాలని ప్రజలకు విజ్ఞప్తి





**గొలుగొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం డీఎస్పీ పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్ఐ వి. ఋషికేశ్వరావు ఆధ్వర్యంలో డ్రోన్ సాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టడం, ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించడం, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచడం లక్ష్యంగా గొలుగొండ, కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమవరం చెక్‌పోస్ట్, అంతాడ, బంగారమ్మపేట మీదుగా వెళ్లే అనుసంధాన మార్గాల్లో విస్తృతంగా పర్యవేక్షణ చేపట్టారు. డ్రోన్ సాంకేతికత ద్వారా కొండ ప్రాంతాలు, అటవీ మార్గాలు, దూర ప్రాంతాలు, వాహనాల రాకపోకలు తక్కువగా ఉండే ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. గంజాయి సాగు, నిల్వ, రవాణా లేదా ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు భవిష్యత్తులో కూడా డ్రోన్ పర్యవేక్షణలు, ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## అంగన్వాడీ టీచర్లు నియమ నిబంధనలు అనుసరించి పనిచేయాలి. ఎమ్మెల్యే యరపతినేని




**మాచవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడీ టీచర్లు నియమనిబంధన అనుసరించి పనిచేయాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పిడుగురాళ్ల టిడిపి కార్యాలయంలో పిడుగురాళ్ల గురజాల ఐసిడిఎస్ అంగన్వాడీ సెంటర్లలో నూతనంగా అర్హత సాధించిన అంగన్వాడీ కార్యకర్తలకు ఉద్యోగ నియామక పత్రాలను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అందజేశారు. 5 అంగన్వాడి కార్యకర్తలు 19 మంది అంగన్వాడీ హెల్పర్లు మొత్తం 24 మందికి ఈ నియామక పత్రాలు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వేల సంఖ్యలో గురజాల నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు విషయ పిడుగురాళ్ల మన్యంపుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా జాబు మేళా నిర్వహించి మూడు వేల మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా నూతనంగా అర్హత సాధించిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు గురజాల ఎమ్మెల్యే ఎరపతి రెడ్డి శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మరియు ప్రభుత్వం అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమావేశం



**గుంతకల్లు శ్రీశైలం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గుంతకల్లు లోని ప్రభుత్వ అతిథి గృహం నందు నేడు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తో సమావేశమైనశ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖ రెడ్డి ప్రాజెక్టుల పురోగతి, నిధుల విడుదల తదితర అంశాలపై చర్చించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

## ఏలూరి చంద్రశేఖర్ మృతి ఎంతో బాధాకరం. ఎమ్మెల్యేలు జూలకంటి యరపతినేని



**మాచవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ తండ్రి చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు శనివారం మాచర్ల గురజాల ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మ రెడ్డి యరపతినేని శ్రీనివాసరావు శశి కుమార్ నివాసానికి చేరుకొని చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బిజెపి నాయకులుగా కొనసాగుతూ పిడుగురాళ్ల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులుగా చంద్రశేఖర్ ఎన్నో సేవలు అందించాలని ఆయన మృతి ఎంతో బాధాకరమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుకూ తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడి అరెస్ట్

14 రోజులు రిమాండ్ విధించిన కోర్ట్



**గోకవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన ఓ మహిళకు అదే గ్రామానికి చెందిన గంద్రెడ్డి గోవిందు అనువాడు వికలాంగుల పెన్షన్ మంజూరుకు వికలాంగుల ధృవీకరణ పత్రం చేయిస్తా అని నమ్మించి, భూపతిపాలెం గ్రామ శివారుకు తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడగా బాధిత మహిళ ఫిర్యాదు మేరకు గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా ఎస్సై బి. నాగమణి కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా శనివారం నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. అనంతరం నిందితుడిని రాజమహేంద్రవరం 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వారి ముందు హాజరుపరచగా, న్యాయస్థానం నిందితుడికి 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. పవన్ కుమార్ మాట్లాడుతూ, మహిళలు మరియు చిన్నారులపై ఎవరైనా దాడులు, అత్యాచారాలు, లైంగిక వేధింపులు లేదా ఇతర అఘాయిత్యాలకు పాల్పడే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా మండల పరిధిలో మహిళలు లేదా చిన్నారులపై ఎలాంటి దాడులు, వేధింపులు లేదా అఘాయిత్యాలు జరిగిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సమాచారం కోసం తన మొబైల్ నంబర్ 9440904830 ను సంప్రదించాలని సూచించారు.

## తెర్నేకల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ పిలుపు



**దేవనకొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఎమ్మిగనూరు ఆర్.కే. కంటి ఆసుపత్రి డాక్టర్ హేమంత్ కుమార్ సౌజన్యంతో ఈ నెల 26వ తేదీ ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మాజీ సర్పంచ్ శ్రీ మొగతాల్ అరుణ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని తెరుబజారు దగ్గర గల ఎం.పి.పి. మెయిన్ స్కూల్‌లో ఉదయం నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ఇప్పటికే అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. చూపు సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన బాధితులకు 'ఆరోగ్య శ్రీ' పథకం కింద ఉచితంగా కంటి సర్జరీలు చేయించనున్నట్లు పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. తెర్నేకల్‌తో పాటు పరిసర గ్రామాలైన బెల్లందొడ్డి, పుల్లాపురం, కొత్తపేట, ప్యాలకుర్తి, కరివేముల, గుమ్మరాల, లక్కందిన్నె, బి.సెంటర్, బైలుప్పల, బి.అగ్రహారం, బనవనూరు, పొట్లపాడు, గంజిల్ల గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సౌర వనరులు అపరిమితం.. వాటిని సద్వినియోగం చేసుకుందాం: రెడ్కో వైస్ చైర్మన్ ఊ ఎండీ ముషారఫ్ ఫరూఖి, ఐఏఎస్




**బోనకల్ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ మండలంలో సోలార్ రూఫ్‌టాప్, సోలార్ పంప్‌సెట్ల వినియోగదారులతో అధికారుల ముఖాముఖి ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క దిశానిర్దేశంతో తెలంగాణసోలార్ తెలంగాణగా వెలుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 81 మోడల్ సోలార్ విలేజ్‌ల కార్యక్రమంలో భాగంగా, ఖమ్మం జిల్లా బోనకల్ మండలాన్ని ఆదర్శ మోడల్ సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న పనులను రెడ్కో వైస్ చైర్మన్ ఊ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖి, ఐఏఎస్, టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్ ఊ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్, ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్., ఐఏఎస్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.బోనకల్, రావినూతల, గార్లపాడు గ్రామాల్లో కొనసాగుతున్న సోలార్ పనులను వారు పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోనకల్ మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెడ్కో వైస్ చైర్మన్ ఊ ఎండీ శ్రీ ముషారఫ్ ఫరూఖి, ఐఏఎస్ మాట్లాడుతూ, తెలంగాణలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచి, మోడల్ సోలార్ గ్రామాలను దేశానికే ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.సౌర వనరులు అపరిమితం. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని ఆయన అన్నారు. విద్యుత్ నిత్యావసరంగా మారిన నేపథ్యంలో రోజురోజుకూ విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని, ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తిలో ప్రధానంగా వినియోగిస్తున్న బొగ్గు వనరులు పరిమితమైనవని తెలిపారు. బొగ్గు వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.ఇళ్లపై, వ్యవసాయ క్షేత్రాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వినియోగదారులు తమ వంతుగా సౌర విద్యుత్ ఉత్పత్తికి సహకరించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ?1,000 కోట్ల వ్యయంతో 81 గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క దిశానిర్దేశంతో తెలంగాణను సోలార్ తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పూర్తిస్థాయిలో సోలార్ గ్రామంగా అభివృద్ధి చేశామని తెలిపారు.సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ద్వారా కుటుంబాలు తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించి ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచేందుకు ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఆగస్టు 15 నాటికి బోనకల్ మండలంలోని అన్ని మోడల్ సోలార్ పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సాంకేతికంగా లేదా పరిపాలనాపరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు.విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి ?60 కోట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్ణాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ మాట్లాడుతూ, బోనకల్ మండలంలో విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు ?60 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. మండలంలో మూడు కొత్త సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, రావినూతలలో 132 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని, వ్యవసాయ క్షేత్రాల్లో సోలార్ పంప్‌సెట్ల వినియోగం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.గత ఆరు నెలలుగా బోనకల్ మండలంలో మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోందని తెలిపారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, బోనకల్ మండలంలోని మోడల్ సోలార్ గ్రామాలను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం పూర్తయిన అనంతరం వ్యవసాయ రంగంలో సోలార్ పంప్‌సెట్ల విస్తరణను మరింత వేగవంతం చేస్తామని శ్రీ వరుణ్ రెడ్డి తెలిపారు.ప్రతి ఇంటినీ సోలరైజ్ చేయాలి: జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టి.ఎస్., ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రతి ఇంటినీ సోలరైజ్ చేయడం ద్వారా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా స్థానికంగా సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవచ్చని తెలిపారు.సోలార్ విద్యుత్ వినియోగం ద్వారా సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని అన్నారు. మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమంలో గ్రామస్థులు చురుకుగా భాగస్వాములై సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అధికారులు గ్రామస్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి మోడల్ సోలార్ గ్రామాల వల్ల కలిగే ప్రయోజనాలు, సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలు, సోలార్ పంప్‌సెట్ల వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచడం, విద్యుత్ వ్యయాలను తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం వంటి లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో రెడ్కో, ఎన్పీడీసీఎల్ సిఎండి కే వరుణ్ రెడ్డి, రెడ్కో సిఎండి ముష్రాఫ్ అలీ ఫరూక్, ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్, ఎన్పీడీసీఎల్ సిజిఎం ఆపరేషన్ రాజు చౌహాన్, మల్లికార్జున్ ఎస్ సి ఆపరేషన్ ఐపీసీ, ఈ శ్రీనివాసచారి సూపర్నెంట్ ఇంజనీర్ ఖమ్మం, బద్రి పవర్ కన్స్ట్రక్షన్ డిఇ, బండి శ్రీనివాసరావు డివిజనల్ ఇంజనీరింగ్ మధిర, వై.వి ఆనంద్ కుమార్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బోనకల్, రెడ్కో జీఎం,రెడ్కో డిఎం ఖమ్మం , ప్రాజెక్టు అధికారులు, జిల్లా అధికారులు, అమలు సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో తీవ్రత దృష్ట్యా రైతులు వరి సాగుపై పునరాలోచించాలి: గొట్టిపాటి

ఎన్నడూ లేనివిధంగా గోదావరిలో నీటిప్రవాహం తగ్గింది.. కృష్ణాకు ఎప్పుడు నీళ్లు వస్తాయో తెలియని పరిస్థితి.

కేబినెట్ సమావేశంలో ఎల్ నినో తీవ్రతపై చర్చించాం.

తాగునీటి సరఫరా, పశుగ్రాసం పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారుల్ని ఆదేశించాం

పల్నాడు జిల్లా ప్రజా ప్రతినిధుల విందు సమావేశంలో ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి

స్థానిక ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ చేస్తుంది : చీఫ్ విప్ జీవీ.

స్థానిక పోరులో విజయమే లక్ష్యంగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

27న ప్రారంభమయ్యే ఇంటింటి ప్రచారం విజయవంతంపై చర్చ : షేక్ జానీ సైదా

**చిలకలూరిపేట జులై 25 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా అభివృద్ధితో పాటు.. ప్రజల సంక్షేమం, ప్రభుత్వ పనితీరు సహా పలు ప్రధానాంశాలపై ప్రతినెలా కూటమి ప్రజాప్రతినిధులు నిర్వహించే విందు సమావేశంలో భాగంగా నేడు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో సమావేశమైనట్టు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాసంలో మంత్రి గొట్టిపాటి ఆధ్వర్యంలో జిల్లా ప్రజాప్రతినిధుల విందు సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి గొట్టిపాటి, చీఫ్ విప్



జీ.వీ. ఆంజనేయులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవిందబాబు, యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, భాష్యం ప్రవీణ్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా పాల్గొన్నారు. సమావేశానంతరం మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, చీఫ్ విప్ జీవి విలేకరులతో మాట్లాడారు.

**ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు వరిసాగుపై పునరాలోచించాలి : గొట్టిపాటి**

ఎల్ నినో ప్రభావ తీవ్రతపై నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా చర్చించామని, ఎన్నడూ లేని విధంగా మొదటిసారి గోదావరి నీటి మట్టం కూడా తగ్గిందని, కృష్ణా నదికి ఎప్పుడు నీళ్లు వస్తాయో తెలియని పరిస్థితని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిసాగు చేపట్టకపోవడమే మంచిదని, రైతులు కూడా దీనిపై పునరాలోచన చేయాలని గొట్టిపాటి సూచించారు. వర్షాధార పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. తాగునీటి సరఫరాతో పాటు.. పశుగ్రాసంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ఎల్ నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ అధికమై.. సరఫరాలో సమస్యలు ఏర్పడుతున్నాయని గొట్టిపాటి చెప్పారు. ప్రజా ప్రతినిధుల ఆత్మీయ విందు సమావేశంలో భాగంగా నేడు పలు అంశాలపై ప్రజా ప్రతినిధులందరం చర్చించామన్న గొట్టిపాటి. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల్ని ప్రజలకు చేరువ చేయడంతో పాటు, పార్టీ కార్యక్రమాలపై చర్చించుకున్నట్టు గొట్టిపాటి వివరించారు. జిల్లా ప్రజా ప్రతినిధులందరం సమిష్టిగా, ఐక్యంగా ప్రభుత్వ కార్యక్రమాల్ని విజయవంతం చేస్తున్నామన్నారు.

**పల్నాడులో అన్ని స్థానాల్లో కూటమి స్వీప్ చేస్తుంది : జీ.వీ.ఆంజనేయులు**

ఐకమత్యమే బలమనే సూత్రానికి కట్టుబడి ప్రజా ప్రతినిధులందరం ప్రతినెలా జిల్లా అభివృద్ధిపై చర్చిస్తున్నామని, తమందరి మధ్య ఉన్న సత్సంబంధాలతో ప్రజలకు, జిల్లాకు మంచి మేలు కలుగుతుందని చీఫ్ విప్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ తరహా విందు సమావేశాల్లో అరమరికలు లేకుండా అన్ని అంశాలపై చర్చించడం బాగుందన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో అన్ని స్థానాల్లో విజయం సాధించి, కూటమిప్రభుత్వం స్వీప్ చేస్తుందని జీవీ అభిప్రాయపడ్డారు.

**స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం : ప్రత్తిపాటి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ సూచనలో భాగంగా ప్రతినెలా ఒక ప్రజా ప్రతినిధి నివాసంలో కూటమి ప్రజా ప్రతినిదులందరూ సమావేశమవుతున్నామని, దానిలో భాగమే నేటి సమావేశమని ప్రత్తిపాటి చెప్పారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో సమ అభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు. పార్టీ కార్యక్రమాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంపై సమగ్రంగా చర్చించామని ప్రత్తిపాటి తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని నిర్ణయించామన్నారు. వైసీపీ విషప్రచారాన్ని, ఆ పార్టీ నేతల దుర్మార్గాలు, అరాచకాలపై ప్రజల్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, రాష్ట్రాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్నిచేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జిల్లాలో అందరూ టీడీపీఎమ్మెల్యేలే ఉన్నారని, ఈ తరహా ఆత్మీయ సమావేశాల్లో కూటమి ఎమ్మెల్యేలు అందరూ పాల్గొంటున్నారని ఆయన తెలిపారు.

**టీడీపీ ఇంటింటి ప్రచారంపై చర్చించాం : షేక్ జానీ సైదా**

పార్టీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, విధివిధానాలపై ప్రతినెలా ఒక ప్రజా ప్రతినిధి ఇంట్లో విందు సమావేశం నిర్వహిస్తున్నామని, 27వ తేదీ నుంచి టీడీపీ నిర్వహించే ఇంటింటిప్రచారంపై నేటి సమావేశంలో చర్చించినట్టు టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా తెలిపారు. వచ్చేనెలలో చీఫ్ విప్ జీ.వీ.ఆంజనేయులు నివాసంలో నాలుగో విందు సమావేశం జరుగుతుందన్నారు.

## రూ.500 కోట్ల తాగునీటి ప్రాజెక్టు మంజూరుకు స్పీకర్ అయ్యన్నకు టీడీపీ నాయకుల కృతజ్ఞతలు

-గొలుగొండలో చంద్రబాబు, పవన్, అయ్యన్న చిత్రపటాలకు పాలాభిషేకం

-దశాబ్దాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం



**గొలుగొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రూ.500 కోట్ల నిధులు మంజూరు చేయించారని పేర్కొంటూ శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి టీడీపీ నాయకులు వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపారు. గొలుగొండ మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని "జై చంద్రబాబు.. జై పవన్ కళ్యాణ్.. జై అయ్యన్న" అంటూ నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో ప్రత్యేకంగా చర్చించి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసేలా రూ.500 కోట్ల నిధులు సాధించడం అయ్యన్నపాత్రుడి నాయకత్వానికి నిదర్శనమని నాయకులు కొనియాడారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు నాతవరం, మాకవరపాలెం మండలాల ప్రజలకు తాగునీటి సమస్య నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టమని పేర్కొంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ కన్వీనర్ అడిగర్ల నానిబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు చిటికెల తారక వేణుగోపాల్, గోపిలతో పాటు కోఆపరేటివ్ బ్యాంక్ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** సి.శశాంక్, తిరుపతి వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళంగా రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా శ్రీ ప్రగతి విద్యానికేతన్ విద్యార్థుల భారీ త్రివర్ణ పతాక ర్యాలీ




**నెల్లూరుజిల్లా కోట మండలం కోట, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఈ.ఎం. స్కూల్ (ఇంటర్నేషనల్) ఆధ్వర్యంలో ముందస్తు గా శనివారం దేశభక్తిని చాటేలా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందలాది అడుగుల పొడవైన జాతీయ త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి గ్రామ వీధుల్లో ఊరేగుతూ దేశభక్తి నినాదాలు చేశారు. ర్యాలీలో విద్యార్థులు "కార్గిల్ వీరులకు జోహార్లు", "జై జవాన్ -- జై హింద్", "మన స్వేచ్ఛకు సైనికుల త్యాగమే కారణం" వంటి సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండ్ కిషోర్ మాట్లాడుతూ: 1999 కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. కార్గిల్ వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువబోమని ప్రతిజ్ఞ చేశారు.

## బుగ్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు



**మాచవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని మొర్జంపాడు సమీపంలో గల ఋషుల కాలంనాటి దేవాలయం భ్రమరాంబ సమేత దుర్గ మల్లేశ్వర స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా భ్రమరాంబ అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు. బుగ్గ మల్లేశ్వర స్వామి పూజా కార్యక్రమాలు అనంతరం దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో దీపాలు వెలిగించి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ శాశ్వత ధర్మకర్తలు మండాది హరినాథ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారుద

## ఆత్మానంద అవధూత స్వాములవారి తిరునాళ్లు .?

### బోయలపల్లి ఆత్మానందం అవధూత స్వామివారి రథోత్సవం







**పుల్లల చెరువు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని బోయినపల్లి గ్రామంలో శ్రీ ఆత్మానంద అవధూత స్వాములవారి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ పూజారి ఆధ్వర్యంలో అభిషేకాల అనంతరం స్వామివారిని వివిధ రకాల వెండి, బంగారు ఆభరణాలతో నూతన వస్త్రాలతో ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. స్వామివారిని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు అనంతరం భక్తులకు దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు అందజేశారు. దేవస్థాన ప్రాంగణంలో భక్త బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమం ఏర్పాటు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఆలయ కమిటీ గ్రామస్తుల ప్రజల ఆధ్వర్యంలో మధ్యాహ్నం మూడు గంటలకు రథోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రథంమీద స్వామివారిని అలంకరించి ఓం నమశ్శివాయ అంటూ గ్రామోత్సవానికి తరలించారు. స్వామివారి రథం ముందు మేళతాళాలతో డీజే పాటలతో అర్చకుల వేదమంత్రాలతో నాట్య ప్రదర్శనలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కోలాటం ఆడుతూ స్వామివారి గ్రామోత్సవాన్ని అంగర వైభవంగా నిర్వహించారు. స్వామివారి గ్రామోత్సవం తీయించుకున్నాక అనంతరం బోయలపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి రెండు రైటింగ్ స్టేజ్ మీద కోలాటం ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు ఆకలి పోరాటం చేయకుండా గ్రామస్తుల ప్రోత్సాహంతో భోజనాల కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దోర్నాల గ్రామంలో లా పూర్తి చేసుకున్న వై సంధ్యారాణి





**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా!పెద్ద దోర్నాల గ్రామానికి చెందిన ఎలకపాటి సంధ్యారాణి ఎల్.ఎల్.బి మూడు సంవత్సరాలు నరసరావుపేట ఎంఏఎం కాలేజీ లో దిగ్విజయముగా పూర్తి చేసుకొని ఈ దినమున లాపట్టా అందుకొని అడ్వకేటుగా న్యాయము అన్యాయం అవ్వకుండా న్యాయంగా నిర్వర్తిస్తానని ఈ దినం నా గ్రాడ్యుయేషన్ పట్టా అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నా తండ్రి పాస్టర్ న్యాయమైన మార్గంలో ఉన్నాడు నేను కూడా అదే మార్గంలో నడవాలి పేదలకు సహాయకరంగా ఉండాలని ఆమె మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి లా కాలేజీ యాజమాన్యం శేషగిరిరావు ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు సంధ్యారాణిని అభినందించారు

## పాడేరులో జరగే బీజేపీ బి ఎల్ ఓ-2 సమావేశం విజయవంతానికి కొయ్యూరు లో విస్తృత ప్రచారం

### మండల పార్టీ అధ్యక్షుడు "సంపరిశివకుమార్"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 25 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ఇంచార్జి పుట్టా గంగయ్య, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి ఆదేశాల మేరకు, బిజెపి మండల అధ్యక్షులు సంపరి శివ కుమార్ అధ్యక్షతన, మండల ఇంచార్జి పంద ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో శనివారం కినపర్తి, శరబన్నపాలెం, రత్నంపేట, అంతడా పంచాయతీల శక్తి కేంద్ర ఇంచార్జిలను కలిసి పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈ నెల 29వ తేదీన పాడేరులోని మోదకొండమ్మ తల్లి ఆడిటోరియంలో జరగబోయే బి ఎల్ ఓ-2 సమావేశం విజయవంతం చేయాలని, 56 పోలింగ్ బూత్‌లకు చెందిన బి ఎల్ ఓ -2లు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని సూచించారు. అలాగే బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తల సమన్వయంతో సంస్థాగత కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు, కో-ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ రీమల చందర్ రావు బీజేపీ మాజీ గిరిజన మోర్చా అధ్యక్షులు అరిమెల రాజు కొయ్యూరు మండల యువ మోర్చా అధ్యక్షులు సుర్ల మణికంఠ, శక్తి కేంద్ర ఇంచార్జిలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావులపాలెం లో జరిగిన కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సంతాప సభకు డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఆలమూరు నుండి భారీగా తరలి వెళ్ళిన ప్రజానీకం





**ఆలమూరు, జూలై 25(అఖండ భూమి న్యూస్):** ఇటీవల స్వర్గస్తులైన మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సంతాప సభ రావులపాలెం సి ఆర్ సి లో శనివారం వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సంతాప సభ కు ఆలమూరు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో కుల మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా బైక్ ర్యాలీ గా భారీ సంఖ్యలో వందలాది మంది ఆడవాళ్ళు, మగవాళ్ళు తరలి వెళ్ళారు. ముద్రగడ పద్మనాభం సంతాప సభ కు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావు,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కూడా హాజరైనారు.మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం సంతాప సభ లో ముందుగా మహానుభావుడుని స్మరించుకుని రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ సంతాప సభ లో డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతు కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కాపు రిజర్వేషన్స్ కోసం 1988 లో కిర్లంపూడిలో ముద్రగడ చేసిన ఆమరణ నిరాహార దీక్షకు ఆయన మీద అభిమానంతో తన సొంత గేదెను రూ. 750 కు అమ్మి 60 మంది జనాలతో ఆలమూరు నుండి లారీ మీద కిర్లంపూడి వెళ్ళి ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపినామని,మాజీ మంత్రి సంగీత వెంకటరెడ్డి నే కాదని ముద్రగడ పద్మనాభం కు జై కొట్టామని డాక్టర్ చల్లా అన్నారు. నా మీద అభిమానంతో ఆలమూరు నుండి వచ్చిన ప్రభాకర్ రావు గురించి ముద్రగడ తెలుసుకొని చల్లాకు కబురు పెట్టి కిర్లంపూడి కి పిలిపించుకొని ముద్రగడ దంపతులు కొత్త బట్టలు పెట్టారని, ఆనాటి నుండి ఆయన బ్రతికి ఉన్నంతవరకు మేమంటె ఎంతో అభిమానించే వారని డాక్టర్ చల్లా అన్నారు. ఆయన చాలా మంచివారని, ఆయన లేని లోటు కాపు జాతికి, బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ప్రెసిడెంట్ చల్లా నానాజీ,వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ,చల్లా భూషణం, చల్లా వెంకటేశ్వరరావు, చల్లా భాస్కరరావు, చల్లా ప్రభ, చల్లా సూరిబాబు, చల్లా సత్తిబాబు, చల్లా సతీష్, అడ్వకేట్ చల్లా సతీష్, చల్లా ఉదయం, చల్లా పెరుమాళ్ళు, చల్లా సూర్యరావు, చల్లా రాంబాబు, చల్లా సందీప్, చల్లా గోపాలకృష్ణ, చల్లా అవినాష్,ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు ఆలమూరు మండలం ప్రెసిడెంట్ గౌర్రిపూడి పెదకాపు, శ్రీపతి వీర్రాజు, గంటా పురుషోత్తం వీర్రాజు,ఎలుగుబంట్ల సాయిబాబు,ఎలుగుబంట్ల బూరయ్య, వెత్సా శ్రీనివాస్,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,తిరణం ధనరాజు,తిరణం ఉమ,తిరణం స్వామి, కొమ్మిశెట్టి సాయిబాబు, పైడికొండల బాబి,పైడికొండల సురేష్, చిన్నం సాయిబాబు, సామంతుల నాని, సామంతుల పెద్దకాపు, సుందర సుబ్బయ్య, సుందర బూరయ్య,వీర మధు, వాసపల్లి నాగేంద్ర, కళ్యాణపు దుర్గాప్రసాద్, దూలం నారాయణ,ఎలుగుబంట్ల శరణం,ఎలుగుబంట్ల దుర్గాప్రసాద్, గోపిశెట్టి నాగేంద్ర, అయితి రెడ్డి సురేష్, గన్నవరపు శ్రీకాంత్, దాకమూరి సంతోష్ ప్రసాద్, కట్ట స్వామి, కట్ట దుర్గాప్రసాద్, గంటా ప్రసాద్, గుత్తుల స్వామి, నేతల అశోక్, శ్రీపతి రాజు, గంగ్రోతు మణికంఠ,గంగ్రోతు సాయి, కొండేపూడి దుర్గ బాబు, రేవాడ నాగబాబు, వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబు, గంధం కామేశ్వరి, గూటం మేరీ, కుర్మా సత్యనారాయణ, తాకాసి సత్తిబాబు, కుర్మా మమ్మీ, కుర్మా నాని, సంధ్య, అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజానీకం.

## అక్రమ రంగురాళ్లు సూత్రదారులపై పిడి యాక్ట్ పెట్టాలి

### రంగురాళ్ల వ్యాపారుల పేర్లు బయటపెట్టండి.

### వైసీపీపై బురదజల్లితే చూస్తూ ఊరుకోం.

### చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య డిమాండ్.



**చింతపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గిరిజన ప్రాంతంలో అక్రమ రంగురాళ్ల తవ్వకాలు, వ్యాపారాల పేరుతో వైసీపీపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని, నిజంగా వైసీపీ నాయకులు రంగురాళ్ల వ్యాపారాల్లో ఉంటే వారి పేర్లను ఆధారాలతో సహా బహిరంగంగా వెల్లడించాలని చింతపల్లి జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం చింతపల్లిలో వైసీపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రంగురాళ్ల అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్న వారి పేర్లు, ఆధారాలు బయటపెడితే పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా తామే కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండా వైసీపీ నాయకులపై బురదజల్లే రాజకీయ ప్రచారాన్ని ప్రజలు నమ్మరని అన్నారు. గతంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారితో పాటు ఎలాంటి రాజకీయ అనుబంధం లేని పలువురు రంగురాళ్ల తవ్వకాలు, వ్యాపారాలు నిర్వహించారని, వారిపై అటవీ, పోలీసు శాఖలు ఇప్పటికే అనేక కేసులు నమోదు చేశాయని గుర్తు చేశారు. అయితే పేరుకే కేసులు నమోదు చేసి వదిలేయడం వల్ల అసలు సూత్రధారులు బయటే తిరుగుతుండగా, అమాయక గిరిజనులు మాత్రం జైలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి అక్రమ రవాణాపై పీడీ యాక్ట్ అమలు చేసినట్టే, కోట్ల రూపాయల అక్రమ రంగురాళ్ల వ్యాపారాలను నడిపించే నిర్వాహకులు, ఫైనాన్సియర్లు, దళారులపై కూడా పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తే అక్రమాలకు అడ్డుకట్ట పడదని, అసలు సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టినప్పుడే భయం ఏర్పడుతుందని అన్నారు. సొమ్ము ఆశ చూపించి అమాయక గిరిజనులను రంగురాళ్ల తవ్వకాల వైపు మళ్లిస్తున్న అసలు వ్యాపారులను కఠినంగా శిక్షించాలని కోరారు. తవ్వకాల్లో చిక్కుకున్న గిరిజనులు జైళ్లకు వెళ్తుండగా, అసలు వ్యాపారులు ఏసీ గదుల్లో విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని, అందుకే ప్రభుత్వం అధికారంలో లేకపోయినా ప్రజల ఆదరణ ఇప్పటికీ వైసీపీకే ఉందని బాలయ్య పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పుకోదగ్గ ప్రయోజనం చేకూర్చలేదని, హామీలకే పరిమితమైందని విమర్శించారు. ప్రజలు అభివృద్ధిని చూసే రాజకీయాలకు మద్దతు ఇస్తారని, దుష్ప్రచారాలను నమ్మరని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి జల్లి సుధాకర్, జీకే వీధి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధవటం మహా పుణ్యక్షేత్రం అభివృద్ధి చేస్తాం

### చైర్మన్,పోతు గుంట రమేష్ నాయుడు





**సిద్ధవటం, శ్రీశైలం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దక్షిణ ముఖ ద్వారం పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయం అభివృద్ధి చేస్తామని శ్రీశైలం దేవస్థానం ఆలయ చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు సిద్ధవటం మండలంలోని జ్యోతి గ్రామంలో వెలిసిన జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన శనివారందర్శించుకుని స్వామివారి విశిష్టతపై అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానానికి దక్షిణముఖ ద్వారమైన జ్యోతి సిద్దేశ్వర ఆలయాన్ని రూపురేఖలు మారుస్తామని త్వరలో ఆలయ అభివృద్ధికై శ్రీశైల దేవస్థానం పాలకమండలిలో సమావేశం ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకై తీర్మానం చేస్తామని ఆయన తెలిపారు సిద్ధవటం పెన్నా నది తీర ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉండడం మన కడప జిల్లా అదృష్టమని జ్యోతి క్షేత్రాన్ని అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకొస్తామని గ్రామస్తులు మండల వాసులు ప్రతి ఒక్కరు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు సిద్ధులు తపస్సు చేసిన సిద్ధవటం ఒక మహా పుణ్యక్షేత్రం అని పురాతనమైన కట్టడాలు శిల్పాలు అద్భుతంగా ఉన్నాయని ఇలాంటి మహా పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు ఆయనకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి ఘనంగా శాలవతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విజయ్ కుమార్ ఆలయ ఈఈ మురళి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు సింగల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, నిత్య పూజ కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, ఎసి సెల్ మహిళా అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి, రవి , టిడిపి నేతలు పిచ్చిరెడ్డి, శేఖర్ రెడ్డి మల్లు రమణారెడ్డి, మల్లు విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి యువనేత తుర్ర ప్రతాప్ నాయుడు ఐటీడీపీ అధ్యక్షులు హరి బిజెపి నేత, కాకర్ల విజయభాస్కర్ రెడ్డి, ఆలయ అర్చకులు తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బోయలపల్లి గ్రామంలో పండ్ల తోటల పెంపక కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత

### టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**పుల్లల చెరువు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం బోయలపల్లి గ్రామంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఛ ఆజీవికా మిషన్ గ్రామీణ్ (వీ బి-జి ర్ ఏ ఎం జి) పండ్ల తోటల పెంపకం కార్యక్రమంలో భాగంగా రైతు పొలంలో పండ్ల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ రైతులు పత్తి. మిరప, మొక్కజొన్న, ఓరి, పంటలతోపాటు పండ్లు, కాయగూరలు, ఆకుకూరలు, పోషక ఆహారాన్ని ఇచ్చే పండ్ల తోటలను కూడా నాటాలని రైతులకు వివరించారు. అలాగే టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజలకి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే పండ్ల తోటను కాయగూర తోటలను ప్రతి రైతు ఒక ఎకరం పొలంలో నాటాలని రైతులను హెచ్చరించారు. అలాగే నాణ్యమైన ఆరోగ్యకరమైన పండ్లతోటలతో ప్రజలకు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమని పండ్లతోటలు కాయగూర తోటలతో ప్రజల ఆరోగ్యానికి తోడ్పడతాయని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ,యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి హెచ్. సువార్త ,యర్రగొండపాలెం ఏపీఓ పాల్గొని రైతులకు ఉద్యానవన సాగు, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిర వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, బోయలపల్లి సర్పంచ్ పాలడుగు వెంకట కోటయ్య ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.




## డ్రగ్స్ కి మద్యాని కి యువత దూరంగా ఉండాలి

### సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణయ్య

**మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల జూలై 25 (అఖండ భూమి న్యూస్):** పెద్దదోర్నాల ఎస్సై వెంకట రమణయ్య ఆధ్వర్యంలో కాలేజీలో స్కూల్లో విద్యార్థులైన యువతకు డ్రగ్స్ పై అవగాహన డ్రగ్స్ యువత నిషేధించాలని యువత డ్రగ్స్ పై దృష్టి పెట్టరాదని డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యము కెరియర్ అంతరించిపోతుంది యువత మంచి చదువులు చదువుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించాలని యువత సిగరెట్ బీడీ పాన్ గుట్కా గంజాయి ప్రాణాంతకమైన డ్రగ్స్ అలవాటు పడకూడదని ఎస్సై రమణయ్య తన సిబ్బంది కాలేజీ యాజమాన్యం ప్రిన్సిపాల్ పాల్గొనడం జరిగింది.

## కొర్రపోలు సుందరమ్మ పార్థివదేహానికి పూలమాలతో ఘన నివాళులర్పించిన తాటిపర్తి. చంద్రశేఖర్



**యర్రగొండపాలెం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** శనివారం రోజు యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయిల్ పేటలో కోరాపోలు పౌలు( ఎల్లం)గారి సతి మని (కొర్రపోలు సుందరమ్మ)సీనియర్ వైసీపీ నాయుకులు కొర్రపోలు జాన్ వెస్లీ గారి అమ్మ గారు అనారోగ్యంతో మరణించారు వారి పార్థివదేహానికి పూలమాలతో ఘన నివాళులర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు.

## బీఆర్‌కే న్యూస్ రిపోర్టర్ నిమ్మల హరిబాబుని పలకరించిన మాజీ ఎమ్మెల్యే పర్వత





**ప్రత్తిపాడు, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న బీఆర్‌కే న్యూస్ రిపోర్టర్ నిమ్మల హరిబాబు సతీమణిని మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్రప్రసాద్ పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిమ్మల హరిబాబును పలకరించి ధైర్యం చెప్పారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారుద

## అనారోగ్యంతో బాధపడుతున్న లాలీబేబికి మురళీకృష్ణంరాజు రూ. 5 వేలు ఆర్థిక సాయం

ఒమ్మంగిలో లాలీబేబిని పరామర్శించిన ముదునూరి



**ప్రత్తిపాడు, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన లాలీబేబి ఇటీవల గుండె సంబంధిత సమస్యతో కాకినాడ సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు ఆమెను పరామర్శించారు.ఆసుపత్రిలో లాలీబేబిని పలకరించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మురళీకృష్ణంరాజు ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పారు.వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసి,కుటుంబానికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంటా గంగబాబు,పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలో విషాదం.. విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

-ఏఎల్‌పురం గ్రామంలో పని చేస్తుండగా ప్రమాదం

-కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**గొలుగొండ జూలై 25 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని ఏ.ఎల్.పురం గ్రామంలో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామానికి చెందిన కొత్తూరు భాస్కరరావు (42) స్థానిక ఇటుక బట్టీలో పని చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఇటుకలు పేర్చుతున్న క్రమంలో సమీపంలోని 11 కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగ తగలడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే చికిత్స కోసం నర్సీపట్నం జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణదేవిపేట పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాహుల్ గాంధీ దీక్షకు దిగివచ్చిన ప్రభుత్వం ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు





**ప్రత్తిపాడు జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కాక్రోచ్ పార్టీ విజయానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీఅగ్ర నాయకుడు ఈ దేశ పార్లమెంటరీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన దీక్షకు ప్రభుత్వం దిగివచ్చి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాచేయడం జరిగింది. ఇది దేశ భవిష్యత్తుకు, విద్యార్థుల ఆత్మస్థైర్యానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన విజయం గా,మరియు కాంగ్రెస్ పార్టీ విజయానికి నాంది అని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు పేర్కొనడం జరిగింది. పిసిసి మెంబర్ దరణాలకోట శ్రీను, ప్రత్తిపాడు నియోజకవర్గ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, ఊట శ్రీను, ఎనుముల రాజా, దొడ్డిపట్ల సుబ్బరాజు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయ్యేటి నారాయణ, అరిగడ్ల రవి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# రూ.500 కోట్ల తాగునీటి నిధుల సాధనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ధన్యవాదాలు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**నాతవరం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల దశాబ్దాల కల అయిన శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ఏకంగా రూ.500 కోట్ల భారీ నిధులను సాధించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాతవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చాలనే దృఢ సంకల్పంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అయ్యన్నపాత్రుడు చేసిన కృషి అభినందనీయమని నాయకులు కొనియాడారు. నియోజకవర్గ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒకే ఒక్క మంచినీటి ప్రాజెక్టుకు రూ.500 కోట్లు తీసుకురావడం ఆయన దూరదృష్టి, నాయకత్వ పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లతో సంప్రదింపులు జరిపి, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నిజం చేసిన ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడికే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల తాగునీటి సమస్యను తుదిముట్టించే ఈ మహత్తర ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించినందుకు నాతవరం మండలాల ప్రజలు, నాయకుల తరపున స్పీకర్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసియస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల సూరిబాబు, మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు, మాజీ పిఏసియస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ,మండల తెలుగు రైతు అధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు, తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు,సీనియర్ నాయకులు యర్రా కాశీ,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి, మాజీ తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ,పినిరెడ్డి పండు,బిజెపి పార్టీ సీనియర్ నాయకులు విక్రమ్, ఇటంశెట్టి సీతారాం,గొల్లు లోవరాజు,అపిరెడ్డి అప్పలనాయుడు,చింతకాయల శ్రీను, అంకంరెడ్డి శివ,గొంప చినబాబు,ముచ్చల చినబాబు,శెట్టి చినబాబు,గోమి రాంబాబు, పొడుగు నాగరాజు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జె అన్నవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటిన ఎమ్మెల్యే సత్యప్రభ,కూటమి నాయకులు

-పీహెచ్‌సీ ఆసుపత్రికి ఫర్నిచర్, సాంకేతిక పరికరాలు అందజేత







**ఏలేశ్వరం, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం జె అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,స్థానిక కూటమి పార్టీ నాయకుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అందించిన మొక్కలను ఎమ్మెల్యే పంపిణీ చేసి,మండల నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం రూ.1.60 లక్షల మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసిన హ్యాండ్‌పంపును ప్రారంభించారు.జె అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన ఫర్నిచర్,ఫ్రిజ్,టేబుల్స్,బీరువాలు,ఇతర సాంకేతిక పరికరాలను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అనంతరం గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు,తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు,పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో రామరాజు వర్మ,మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు,లింగంపల్లి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్,నాయకులు అలక రాజు, బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,పసల సూరిబాబు,మైరాల కనకారావు, జగటాపు సూరిబాబు,పెంటకోట శ్రీధర్,సూతి బాబులు,నూకతాటి ఈశ్వరుడు,వణుం మంగ,ఉపాధి హామీ ఏపీవో,సిబ్బంది,ఉద్యాన శాఖ అధికారులు,వైద్య సిబ్బంది, కార్యకర్తలు,రైతులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉంది

అడ్వకెట్. కోడి మోహన్ రావు




**మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల జూలై 25 (అఖండ భూమి న్యూస్):** నేటి విద్యార్థులే రేపటి పౌరులు" అనే మాట ఎంతో అర్థవంతమైనది. ఒక దేశం అభివృద్ధి చెందాలంటే ఆ దేశ విద్యార్థులు మంచి విద్య, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి కలిగి ఉండాలి. అందుకే దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని పెద్దలు చెబుతుంటారు. విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించి తమ ప్రతిభతో దేశానికి సేవ చేయాలి. శాస్త్రవేత్తలు, వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పరిపాలనా అధికారులు వంటి బాధ్యతాయుతమైన స్థానాలను రేపు విద్యార్థులే చేపడతారు. వారి ఆలోచనలు, కృషి, నిజాయితీ దేశ ప్రగతిని నిర్ణయిస్తాయి. విద్య మనిషికి విజ్ఞానాన్ని మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని కూడా అందిస్తుంది. విద్యార్థులు కష్టపడి చదవడం, సమయపాలన పాటించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరు. విద్యార్థులు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలి. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ, అవినీతికి వ్యతిరేకంగా నిలబడటం, చట్టాలను గౌరవించడం వంటి లక్షణాలు దేశాన్ని బలోపేతం చేస్తాయి.దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. కాబట్టి ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి, మంచి పౌరుడిగా ఎదిగి, తన జ్ఞానం మరియు ప్రతిభను దేశాభివృద్ధికి అంకితం చేయాలి. విద్యార్థులు బాధ్యతతో వ్యవహరిస్తే భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తుంది. అందువల్ల ప్రతి విద్యార్థి "దేశం కోసం చదువుదాం -- దేశాన్ని అభివృద్ధి చేద్దాం" అనే భావనతో ముందుకు సాగాలని అడ్వకెట్ కోడి మోహన్ రావు తెలియజేశారు.

## టిడ్కో హౌసెస్‌లో తొలిసారిగా మరిడమ్మ తల్లి జాతర

--ఏర్పాట్లపై కమిటీకి పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ సూచనలు




**పెద్దాపురం జూలై 25 (అఖండ భూమి న్యూస్):** టిడ్కో హౌసెస్‌లో మొట్టమొదటిసారిగా శ్రీ మరిడమ్మ తల్లి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది కమిటీ సభ్యులకు పలు సూచనలు,జాగ్రత్తలు సూచించారు. రెండో ఆషాఢ మాస ఆదివారం సందర్భంగా నిర్వహించనున్న జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,ట్రాఫిక్ నియంత్రణ,భద్రతా చర్యలు,క్రమశిక్షణ పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కొవ్వొత్తు ల ప్రదర్శన లో దోమకొండ నేతలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 25 (అఖండ భూమి న్యూస్);** నీట్ పేపర్ విద్యార్థుల పై. రాహుల్ గాంధీ పై లాఠీచార్జి కి నిరసనగా కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన కార్యక్రమంలో దోమకొండ మండలం నుండి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఐరిని నరసయ్య. మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశపోయిన శ్రీనివాస్. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు . పిన్నెం నాగేంద్ర వర్మలు ఉన్నారు.

## ముద్రగడ కుటుంబానికి పలువురు ప్రముఖులు పరామర్శ




**కిర్లంపూడి జూలై 25 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులను శనివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. మాజీ మంత్రి తోట నరసింహం, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కాపు జేఏసీ నేతలు తోట రాజీవ్, తోట రామకృష్ణ తదితరులు పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముద్రగడ తనయులు బాలు, గిరి ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బెల్లంపల్లిలో డబల్ బెడ్ రూమ్ ల డ్రా కలగానే మిగిలిపోయింది

లక్కీ డ్రా తీసి మూడు నెలలు అవుతున్నా కూడా పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

డబుల్ బెడ్ రూమ్ డ్రాలో వెళ్లిన అర్హులందరికీ వెంటనే డబల్ బెడ్ రూముల తాళాలు అందజేయాలి

ఎంసీపీఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**బెల్లంపల్లి జూలై 25 (అఖండ భూమి న్యూస్):**ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ..అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టించిన డబల్ బెడ్ రూమ్ లను మంచిర్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో అట్టహాసంగా డబల్ బెడ్ రూమ్ లను లక్కీ డ్రా పద్ధతిలో నిర్వహించడం జరిగింది.ఆ యొక్క లక్కీ డ్రా లో వెళ్లిన వారికి వెంటనే అందజేస్తామని చెప్పి ఇంతవరకు కూడా డబల్ బెడ్ రూమ్ లక్కీ డ్రాలో అర్హులైన వారికి ఇంతవరకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు.కొంతమంది డబుల్ బెడ్ రూమ్ లో లక్కీ డ్రా లో వెళ్లిన అర్హులు అయోమయంలో పడి మాకు డ్రాలో వెళ్లిన డబల్ బెడ్ రూంలు మా చేతికి అందుతాయో లేదోనని ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా దారుణం ఇప్పటికైనా సంబంధిత కలెక్టర్ స్పందించి డబల్ బెడ్ రూమ్ ల లక్కీ డ్రా లో డ్రా వెళ్లిన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ లు అందించాలని ఎంసిపిఐ(యు)పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల డబల్ బెడ్ రూమ్ ల లక్కీ డ్రా లో వెళ్లిన ప్రతి ఒక్కరిని సమన్వయపరిచి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో, తోగరి రాహుల్ ఆకాష్ పాల్గొన్నారు...

## ఫోటో రైట్ అప్:- వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న కామేపల్లి దంపతులు

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వరికుంటపాడు, జూలై 25 (అఖండ భూమి న్యూస్):** వరికుంటపాడు మండలంలోని తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటరత్నం నాయుడు , వారి సతీమణి కామేపల్లి పద్మజా లు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలి ఏకాదశి కావడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559